తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
మంగళవారం
09 నవంబర్ 2026
పేజీలు : 8
Follow :

# లెక్కలు చేయరు.. పైసలు ఇవ్వరు!

- ఇందిరమ్మ మహిళా శక్తి చీరల ఆర్డర్లతో బడా సేట్లకే లాభమా?
- ఒక్కో టాకాకు పరిమిత చెల్లింపులు.. పెరుగుతున్న ఆసాముల ఆర్థిక ఇబ్బందులు
- బకాయిలు చెల్లించాలంటున్న ఆసాములు.. దీపావళి తర్వాత లెక్కలు చేస్తామన్న యజమానులు

**సిరిసిల్ల టౌన్, నవంబర్ 8 (జనంసాక్షి):**
సిరిసిల్ల పవర్‌లూమ్ పరిశ్రమలో మరోసారి ఆసాముల కష్టాలు తెరపైకి వస్తున్నాయి. నేత కార్మికులకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ మహిళా శక్తి చీరల తయారీ ఆర్డర్లు ఆశించిన స్థాయిలో ఆసాములకు ప్రయోజనం చేకూర్చడం లేదనే ఆవేదన వ్యక్తమవుతోంది. చీరల తయారీ బాధ్యతలు ప్రధానంగా పెట్టుబడిదారులైన పెద్ద యజమానుల చేతుల్లోకి వెళ్లడంతో మధ్యలో ఉండే పవర్‌లూమ్ ఆసాములకు రావాల్సిన బకాయిలు, లెక్కల చెల్లింపులు ఆలస్యమవుతున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి.



### మ్యాక్స్ సంఘాలకు దక్కని ప్రాధాన్యం!

సిరిసిల్లలో పవర్‌లూమ్ వ్యవస్థ యజమాని, ఆసామి, కార్మికుడు అనే మూడు స్థాయిల్లో కొనసాగుతోంది. యజమాని పెట్టుబడి పెడితే, ఆసామి నూలు సమకూర్చుకుని మగ్గాలను కూలి ప్రాతిపదికన నడిపిస్తాడు. కార్మికులు షిఫ్టుల వారీగా పనిచేస్తూ చీరల ఉత్పత్తిలో భాగస్వాములవుతారు. అయితే ఇందిరమ్మ మహిళా శక్తి చీరల ఆర్డర్లు ఎక్కువగా పెట్టుబడిదారులైన యజమానుల చేతుల్లోకి వెళ్లడంతో మ్యాక్స్ సొసైటీల ద్వారా నేరుగా ఉపాధి పొందాలనుకున్న ఆసాములకు ఆశించిన అవకాశం దక్కలేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.
ప్రారంభంలో మ్యాక్స్ సంఘాలకు పది శాతం పెట్టుబడితో ఆర్డర్లు నిర్వహించే అవకాశం కల్పిస్తామని చెప్పినప్పటికీ, పెట్టుబడి సమస్యలు, నూలు కొనుగోలు భారంతో చాలామంది ముందుకు రాలేకపోయారని తెలుస్తోంది. దీంతో ఆర్డర్ల నిర్వహణలో పెద్ద పెట్టుబడిదారుల ప్రాధాన్యం పెరిగింది. కొద్దిపాటి మ్యాక్స్ సంఘాలు మాత్రమే గోదాముల నుంచి నూలు, జరీ కొనుగోలు చేసి ఉత్పత్తిని కొనసాగిస్తున్నాయి.





### నాసిరకం జరీ.. కార్మికుల అవస్థలు!

గోదాముల నుంచి సరఫరా అవుతున్న జరీ నాణ్యతపై కూడా కొందరు ఆసాములు, కార్మికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. నాసిరకం జరీ కారణంగా చీరల తయారీలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని చెబుతున్నారు. మరోవైపు పెద్ద పెట్టుబడిదారులు ప్రైవేటుగా నూలు కొనుగోలు చేసి ఉత్పత్తిని కొనసాగిస్తున్నారనే అభిప్రాయాలు ఉన్నాయి. గతంలో బతుకమ్మ చీరల ఆర్డర్ల ద్వారా ఏడాదిలో కొంతకాలమైనా పవర్‌లూమ్‌లకు పని లభించేదని, ప్రస్తుతం కూడా అలాంటి ఉపాధి కొనసాగుతుందని ఆశించినప్పటికీ ఆర్థిక ప్రయోజనాలు మాత్రం అందరికీ సమానంగా అందడం లేదనే ఆవేదన వ్యక్తమవుతోంది.ఒక్కో టాకాకు రూ.600 నుంచి రూ.1,000 మాత్రమే!
ప్రస్తుతం ఇందిరమ్మ మహిళా శక్తి చీరల తయారీలో ఒక్కో టాకాకు రూ.600 నుంచి రూ.1,000 వరకు మాత్రమే చెల్లిస్తున్నారని ఆసాములు చెబుతున్నారు. అదే సమయంలో ఒక్కో పవర్‌లూమ్‌కు జరీ బీమ్ నింపించేందుకు సుమారు రూ.1,300 వరకు ఖర్చవుతోందని పేర్కొంటున్నారు. జాఫర్, కండెలు చుట్టేవారు, టాకాలు గడే పట్టేవారు, మిల్‌స్టోర్, ఆటో రవాణా ఖర్చులు పోను చేతికి మిగిలేది అంతంత మాత్రమేనని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# అంబరాన్ని అంటిన విజ్జన్న జన్మదిన సంబరాలు

- రక్తదానం చేపట్టిన అభిమానులు,కార్యకర్తలు
- గజమాలలు శాలువాలు బోకె లతో అట్టహాసంగా సన్మానాలు
- కేక్ కట్ చేసి వేడుకలు ప్రారంభించిన ప్రభుత్వ విప్ విజయరమణ రావు

**సుల్తానాబాద్,నవంబర్ 09(జనంసాక్షి) :**
బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పెద్దపల్లి నియోజకవర్గ ప్రజల అభిమాన నాయకుడు అభివృద్ధి ప్రదాత రాష్ట్ర ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణారావు జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు,అభిమానులు, కార్యకర్తలు,అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆదివారం ప్రభుత్వ విప్ విజయరమణ రావు పుట్టిన రోజును పురస్కరించుకొని సుల్తానాబాద్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కనుకుల సింగిల్ విండో చైర్మన్ చిలుక సతీష్ ఆధ్వర్యంలో స్థానిక తెలంగాణ చౌరస్తా వద్ద భారీ ఎత్తున వేడుకలను చేపట్టారు. చౌరస్తాలో పెద్ద ఎత్తున ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి భారీ కేక్ గజ మాలల డీజే సౌండ్ మధ్య విజ్జన్న గీతాలతో ఏర్పాట్లని చేపట్టారు. వేడుకలకు హాజరైన విప్ కు ఘన స్వాగతం పలికిన అనంతరం గజమాలలు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని సందర్శించి 200 మందికి పైగా రక్తదానం చేసిన వారందరిని అభినందించి వారితో కరచలనం చేపట్టారు. అనంతరం కేక్ కట్ చేయగా జన్మదిన శుభాకాంక్షలు పాలకవర్గం తెలిపారు.ఈ కార్యక్రమంలో



జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు అంతటి అన్నయ్య గౌడ్, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ అంతటి పుష్పలత,సింగిల్ విండో చైర్మన్లు శ్రీగిరి శ్రీనివాస్, కల్లేపల్లి జానీ, అన్నేడి భాస్కర్ రెడ్డి, గౌరవెల్లి మురళీధర్ రావు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మార్కెట్ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దన్నాయక్ దామోదర్ రావు, సాయిరీ మహేందర్, ముత్యాల రవీందర్,పన్నాల రాములు, అమిరిశెట్టి రాజలింగం, తిరుపతి, కందుకూరి ప్రకాష్ రావు, కుమార్ కిషోర్, కౌన్సిలర్లు ఉట్ల వర ప్రదీప్,తొర్రికొండ ప్రభాకర్, వేగోళం పద్మఅబ్బయ్య గౌడ్,చింతల రాజు,కమిషనర్ టి.రమేష్,మండలంలోని సర్పంచులు,సింగిల్ విండో డైరెక్టర్లు,పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు,అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం స్థానిక విశ్రాంతిభవనంలో చిలుక సతీష్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# రేకొండ గ్రామంలో పిచ్చి కుక్కల స్వైరవిహారం

## సర్పంచ్‌తోపాటు పలువురికి తీవ్ర గాయాలు

### భయాందోళనలో గ్రామస్థులు.. తక్షణమే స్పందించి చర్యలు చేపట్టాలని అధికారులకు విజ్ఞప్తి

**చిగురుమామిడి నవంబర్ 09 (జనంసాక్షి):**
గ్రామ ప్రజలపై కుక్కలు దాడి చేస్తున్నాయని సమాచారం రావడంతో హుటాహుటిన అక్కడికి వెళ్లిన సర్పంచ్ పై సైతం కుక్కలు దాడి చేసిన సంఘటన సోమవారం జరిగింది.కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం రేకొండ గ్రామంలో పిచ్చి కుక్కలు స్వైరవిహారం చేస్తూ గ్రామస్థులపై విరుచుకుపడ్డాయి. సోమవారం గ్రామంలో ఒక్కసారిగా చెలరేగిన కుక్కల దాడిలో పలువురు తీవ్రంగా గాయపడ్డారు.గాయపడిన వారిలో గ్రామ సర్పంచ్ అల్లేపు సంపత్‌తో పాటు దుడ్డేల రాజవ్వ,దుడ్డేల బుధవ్వ సహా మరో నలుగురు గ్రామస్థులు ఉన్నారు.రహదారులపై వెళ్తున్న వారిని, ఇళ్ల ముందు ఉన్న వారిని కుక్కలు వెంటాడి వేటాడటంతో గ్రామంలో తీవ్ర భయాందోళనలు నెలకొన్నాయి. కుక్కల దాడిలో గాయపడిన బాధితులను వెంటనే చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ప్రస్తుతం వారు అక్కడ వైద్యుల పర్యవేక్షణలో చికిత్స పొందుతున్నారు. గ్రామంలో కుక్కల సంఖ్య విపరీతంగా పెరిగిపోవడం,అవి పిచ్చిగా ప్రవర్తిస్తూ మనుషులపై దాడులకు తెగబడుతుండటంతో బయటకు రావాలంటేనే జనం వణికిపోతున్నారు. కుక్కను పట్టుకునే క్రమంలో గ్రామస్తుల దాడిలో కుక్క



మృతి చెందింది.మరే ఏ గ్రామంలో ఇలాంటి సంఘటనలు పునరుద్ధం కాకుండా ఇప్పటికైనా సంబంధిత అధికారులు,జిల్లా పంచాయతీ యంత్రాంగం తక్షణమే స్పందించి,గ్రామంలో కుక్కల బెడద నివారణకు తగిన చర్యలు చేపట్టాలని,వీధుల్లో తిరుగుతున్న కుక్కలను నియంత్రించి తమకు రక్షణ కల్పించాలని రేకొండ గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.

## ప్రయాణికుల సమాచారం కోసం ప్రత్యేక ఫోన్ నంబర్లు



కరీంనగర్ టౌన్, నవంబర్ 09, ( జనం సాక్షి)కరీంనగర్ ఆర్టీసీ రీజి యన్ పరిధిలోని 13 ప్రముఖ బస్‌స్టేషన్లలో ప్రయాణికులకు అవసరమైన సమాచారం అందించేందుకు ప్రత్యేక ఫోన్ నంబర్లు ఏర్పాటు చేసినట్లు రీజనల్ మేనేజర్ బి. రాజు తెలిపారు. ప్రయాణికులు బస్సుల రాకపోకలు, ఇతర ప్రయాణ వివరాల కోసం సంబం ధిత బస్‌స్టేషన్ నంబర్లను సంప్రదించి సమాచారం పొందవచ్చని పేర్కొన్నారు.గోదావరిఖని 9441335701, పెద్దపల్లి 9063156348 , సుల్తానాబాద్ 9492446028, హుస్నాబాద్ 7382852772, హుజురాబాద్ 7382073005, జమ్మికుంట 8341143730, జగిత్యాల 9493310269, కరీంనగర్ 9959225931, కోరుట్ల 7382534960, మంథని 7382825923, మెట్పల్లి 901057 3250, సిరిసిల్ల 7382312927, వేములవాడ 7382851729 నంబర్లకు ఫోన్ చేయాలని సూచించారు.అలాగే ఆర్టీసీ బస్సుల్లో ముందస్తు సీట్ల రిజర్వేషన్ కోసం వెబ్‌సైట్‌ను సంప్ర దించాలని రీజనల్ మేనేజర్ కోరారు.

## దీపావళి అందరి జీవితాల్లో వెలుగులు నింపాలి

### ఈఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఈరావత్రి రాజశేఖర్



**ఆర్మూర్,నవంబర్ 9(జనం సాక్షి):**దీపావళి ఆర్మూర్ నియోజకవర్గ ప్రజల అందరి జీవితాల్లో వెలుగుల నింపాలని ఈఆర్ ఫౌండేషన్ చైర్మన్, చార్టెడ్ అకౌంటెంట్ ఈరావత్రి రాజశేఖర్ ఉన్నారు. ఆర్మూర్ పట్టణంలోని శ్రీరామ కాలనీలోని వారి కార్యాలయంలో దీపావళి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తమ కుటుంబ సభ్యులతో కలిసి శ్రీ మహాలక్ష్మి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆయన వెంట వెంట ఈఆర్ ఫౌండేషన్ సభ్యులు అర్గుల్ సురేష్,నూకల శేఖర్, ఈరవత్రి సురేందర్ తదితరులు ఉన్నారు.

## కార్మిక సంఘాలతో కలెక్టర్ సంయుక్త సమావేశం ఏర్పాటు చేయాలి



**కరీంనగర్ టౌన్, నవంబర్ 09, ( జనం సాక్షి)**భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ అధ్వర్యంలో కార్మిక సంఘాల జేఏసీతో సంయుక్త సమావేశం ఏర్పాటు చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ నెల 3న సీఐటీయూ జిల్లా కార్యాలయంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో 11 కార్మిక సంఘాలు పాల్గొని, సంయుక్త సమావేశం ఏర్పాటు చేయాలని తీర్మానించాయి. 49 సహజ మరణాలు, 6 ప్రమాద మరణాలు, 300కు పైగా ప్రసూతి, వివాహ సహాయ క్లెయిమ్‌లు పరిష్కారం కోసం ఎదురుచూస్తున్నాయని పేర్కొన్నారు.

## స్వేరో ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయండి

### పోస్టర్‌ను ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



**మంథని, నవంబర్ 09,( జనంసాక్షి ) :** నవంబర్ 22న హనుమ కొండలోని కాలోజీ కళాక్షేత్రంలో నిర్వ హించే స్వరో ఆత్మీయ సమ్మేళ నాన్ని విజయవం తం చేయాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూ కర్ పిలుపునిచ్చారు. సోమవారం మంథని పట్టణంలోని రాజగృహలో ఆత్మీయ సమ్మేళన వాల్ పోస్టర్‌లను నిర్వాహకులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సమ్మేళనానికి మాజీ ఐపీఎస్ అధికారి డా.ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరవుతారని, నియోజకవర్గంలోని స్వేరోస్ అనుబంధ సంఘాల ప్రతినిదులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

# దళిత సర్పంచ్ కుటుంబంపై దుర్భాషలను సహించేది లేదు

### మాదిగ యువ శక్తి ఫౌండర్, చైర్మన్ ఆసంపల్లి శ్రీనివాస్ (వాసు)



**మంథని, నవంబర్ 09, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా మంథని మండల పరిధి లోని పుట్టపాక గ్రామానికి చెందిన సర్పంచ్ కన్నూరి రాజబాబు, ఆయన కుటుంబ సభ్యులపై నగరంపల్లి ఉపసర్పంచ్ పోరెడ్డి తిరుపతి రెడ్డి దుర్భాషలాడి, కులం పేరుతో అనుచిత వ్యాఖ్యలకు పాల్పడ్డారని ఆరోపిస్తూ పుట్టపాక ప్రధాన రహదారిపై నిరసనకారులు భారీ రాస్తారోకో నిర్వహించారు. ఇదే క్రమంలో బాధిత కుటుంబాన్ని మాదిగ యువ శక్తి కోర్ కమిటీ సభ్యులు, న్యాయవాదులు, దళిత సంఘాల నాయకులు పరామర్శించి, వారికి అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా మాదిగ యువ శక్తి ఫౌండర్, చైర్మన్ ఆసంపల్లి శ్రీనివాస్ వాసు మాట్లాడుతూ.. పుట్టపాక గ్రామానికి చెందిన కన్నూరి అభిరామ్ విద్యాధర్ ఆదివారం సాయంత్రం మంథని పట్టణం నుంచి బైక్ పై వస్తున్న క్రమంలో, పోరెడ్డి తిరుపతి రెడ్డి, వీరారెడ్డి, కన్నూరి తిరుపతి ప్రయాణిస్తున్న కారుతో ప్రమాదకరంగా ఢీకొట్టే ప్రయత్నం చేశారని తెలిపారు. ఈ విషయమై తమ బంధువైన కన్నూరి తిరుపతిని పుట్టపాకలో “ఎందుకు ఇలా ప్రమాదానికి గురిచేస్తున్నారు?” అని ప్రశ్నించగా, పోరెడ్డి తిరుపతి రెడ్డి ఫోన్ లాక్కుని విచక్షణారహితంగా కులం పేరుతో కుటుంబ సభ్యులతో కలిపి తీవ్రంగా దూషించారని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారని అన్నారు. అనంతరం సీనియర్ న్యాయవాదులు బూడిద మల్లేష్, పెద్దెల్లి ప్రకాష్ మాట్లాడుతూ..గతంలో రౌడీషీట్ కలిగి ఉన్న తిరుపతి రెడ్డిపై పోలీస్ శాఖ వెంటనే స్పందించి 24 గంటల్లోగా చట్టపరంగా అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. బాధితునికి మద్దతుగా న్యాయవాదులు, ప్రజా ప్రతినిధులు తరలివచ్చినట్లు తెలిపారు. మాదిగ సామాజిక వర్గాన్ని భయభ్రాంతులకు గురిచేసే చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ దేశంలో పౌరులందరికీ సమాన హక్కులు ఇచ్చినప్పటికీ, ఇప్పటికీ కుల వివక్ష ఇంకా కొనసాగుతుందని అవేదన వ్యక్తం చేశారు. ఎంతటి శక్తులైనా చట్టం ముందు సమానమేనని స్పష్టం చేశారు. స్థానిక రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు, ఎంపీ గడ్డం వంశీకృష్ణ వెంటనే జోక్యం చేసుకుని పోలీస్ శాఖకు తగిన ఆదేశాలు ఇవ్వాలని, ఘటనకు కారకులైనా వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీతో పాటు హత్యాయత్నం కేసులు నమోదు చేయాలని, లేనిపక్షంలో ముఖ్యమంత్రి, గవర్నర్‌లకు ఫిర్యాదు చేయడంతో పాటు నియోజకవర్గవ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాదిగ మహా యువ ఫౌండర్, చైర్మన్ అసంపల్లి శ్రీనివాస్, వాసు, సీనియర్ న్యాయవాదులు బూడిద మల్లేష్, పెద్దెల్లి ప్రకాష్, అడ్వకేట్ అడ్వైసర్ అసంపల్లి రవి, అడ్వకేట్ ఇరుగురాల సంతోష్, గడ్డం సునీల్ కుమార్, సీనియర్ దళిత నాయకులు, రిటైర్డ్ ఫారెస్ట్ ఆఫీసర్ బూడిద రాజన్న, ప్రజా ప్రతినిధులు, వివిధ ప్రజా సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల వ్యవహారశైలిపై ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన జంగిలి మహేందర్

### నిష్పక్షపాత ఉన్నత అధికారి ద్వారా విచారణకు డిమాండ్



**గంగాధర నవంబర్ 09 (జనంసాక్షి):**జాతీయ న్యాయ సేవల దినోత్సవం సందర్భంగా గంగాధర మండలం లక్ష్మీదేవిపల్లె గ్రామానికి చెందిన జర్నలిస్టు జంగిలి మహేందర్ అనే వ్యక్తి తనకు జరిగిన అన్యాయంపై ప్రజావాణి అధికారులకు ఫిర్యాదు చేశారు. గతంలో గంగాధర పోలీస్ స్టేషన్‌లో పనిచేసిన ఎస్ఐ స్వరూప్ రాజ్ తనపై తప్పుడు కేసులు నమోదు చేసి, అధికార దుర్వినియోగానికి పాల్పడి, కోర్టుకు తప్పుడు సమాచారం ఇస్తున్నారని ఆరోపించారు. ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ గతంలో గంగాధర పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహించిన అప్పటి ఎస్ఐ స్వరూప్ రాజ్ అతని డ్రైవర్ కలిసి తనపై తప్పుడు కేసు నమోదు చేయించారని ఆరోపించారు. తన చెల్లెలు రిసెప్షన్‌కు సైతం హాజరుకాకుండా చేయాలనే ఉద్దేశంతో ఈ వ్యవహారం జరిగినట్లు ఆయన పేర్కొన్నారు. అనంతరం సంబంధిత ఫిర్యాదుదారు అయిన కానిస్టేబుల్ సుందరగిరి శ్రీనివాస్ తమ ఫిర్యాదు తప్పుగా నమోదైందని, ఎస్ఐ ఆదేశాల మేరకే ఫిర్యాదు చేయాల్సి వచ్చిందని చెప్పినప్పటికీ ఇప్పటివరకు ఎస్ఐ స్వరూప్ రాజ్ పై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. కేసు విచారణ సమయంలో విచారణ అధికారి అయిన ఎస్ఐ స్వరూప్ రాజ్ కోర్టుకు హాజరుకాకపోవడం, కోర్టు సమన్ల అమలులో అవకతవకలు, న్యాయస్థానానికి అందించిన సమాచారంలో వ్యత్యాసాలు వంటి అంశాలపై సమగ్ర విచారణ జరపాలని కోరారు. సంబంధిత ఎస్ఐ పై కోర్టులో కేసు కూడా నమోదైనప్పటికీ శాఖాపరంగా ఎలాంటి చర్యలు కనిపించకపోవడం అనేక ప్రశ్నలను లేవనెత్తుతోందని తెలిపారు. న్యాయాన్ని కాపాడాల్సిన వ్యవస్థలోనే న్యాయం కోసం బాధితులు పోరాడాల్సిన పరిస్థితి రావడం విచారకరం. లా అండ్ ఆర్డర్‌ను పరిరక్షించాల్సిన బాధ్యత కలిగిన కొందరు అధికారులే చట్టాన్ని తమకు అనుకూలంగా ఉపయోగించుకుంటున్నారని మహేందర్ పేర్కొన్నారు. అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఇప్పటి వరకు జరిగిన పరిణామాలు, న్యాయస్థానాల్లో సాధించిన తీర్పులపై, సంబంధిత అధికారులపై వచ్చిన ఆరోపణలు, ఆర్టిఐ ద్వారా అందిన సమాచారం, కేసుకు సంబంధించిన తదితర అంశాలన్నింటినీ పరిగణనలోకి తీసుకుని సమగ్రంగా పరిశీలించాలని కోరారు. సంబంధిత పోలీస్ అధికారుల పాత్రపై ఉన్నతాధికారుల ద్వారా నిష్పక్షపాత విచారణ జరిపించి, ఆరోపణలు నిజమని తేలితే బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని జంగిలి మహేందర్ అధికారులను కోరారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు మరెవరికీ జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఫిర్యాదుపై ప్రజావాణి అధికారులు స్పందించి, న్యాయపరమైన మరియు శాఖాపరమైన చర్యలు తీసుకుంటారని బాధితుడు ఆశాభావం వ్యక్తం చేశారు.

# కొత్త ఇందిరమ్మ ఇంట్లో మంత్రి పొన్నం ప్రభాకర్ దీపావళి వేడుకలు

- **లబ్ధిదారుల కుటుంబంతో కలిసి సంబరాలు**
- **నియోజకవర్గానికి మరో 2వేల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు**
- **సమావేశంలో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి**



**చిగురుమామిడి నవంబర్ 09 (జనంసాక్షి):**కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు లబ్ధిదారులు లోకిని స్వప్న-నరేష్‌ల నూతన ఇందిరమ్మ ఇంట్లో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ దీపావళి వేడుకలు జరుపుకున్నారు.లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు నూతన బట్టలు పెట్టి, స్వీట్లు తినిపించి, క్రాకర్స్ కాలుస్తూ మంత్రి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని ఆయనకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజాపాలన ప్రభుత్వంలో పేదల సొంతింటి కల సాకారమవుతోందని,నియోజకవర్గంలో మొదటి విడత కింద 3,500 ఇందిరమ్మ ఇళ్లను పంపిణీ చేశామన్నారు.త్వరలోనే రెండో విడతలో మరో 2వేల ఇళ్లు మంజూరు కానున్నాయని వెల్లడించారు.ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ పేదల సంక్షేమం కోసం ఇళ్ల నిర్మాణం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,గృహజ్యోతి కింద 200యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నామని సంతోషం వ్యక్తం చేశారు.ఈ నెల 21న చిగురుమామిడిలోని ఫంక్షన్ హాల్‌లో అలింకో ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేస్తున్నామని,అర్హులైన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని శ్రవణ యంత్రాలు, వీల్‌చైర్లు, కృత్రిమ అవయవాలు పొందాలని కోరారు.త్వరలోనే గౌరవెల్లి ప్రాజెక్ట్ నుండి సాగునీరు అందించబోతున్నామని,నియోజకవర్గంలో నీటి కొరత లేకుండా చూస్తామని,పెండింగ్ బ్రిడ్జి పనులను త్వరలోనే పూర్తి చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ కనకయ్య,మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి,సర్పంచ్ ఆకవరం భవాని శివప్రసాద్,సింగిల్ విండో చైర్మన్ చిట్టుమల్ల రవీందర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అందే సురేష్, సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు మార్క రాజ్ కుమార్ గౌడ్,సర్పంచులు అలువాల శంకర్,కొంకట మౌనిక,చింతపూల నరేందర్,కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శులు బదుకోలు దేవేందర్ రెడ్డి,సాంబారి బాబు,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బోయిని వేణుగోపాల్,నాయకులు వంగర మల్లేశం,గుళ్ళ రాజు,ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి,పోటు మల్లారెడ్డి,గోగురి మురహరి రెడ్డి,గజ్జెల రాములు,గట్టు ప్రశాంత్,జిల్లెల్ల రమేష్,స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



**ముస్తాబాద్ నవంబర్ 09 (జనం సాక్షి)**తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి, ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గజ్జెల రాజు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గజ్జెల రాజు మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని, మరెన్నో సంవత్సరాలు ప్రజలకు సేవ చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఏళ్ల బాల్ రెడ్డి గారు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో ముందుకు సాగుతోందని అన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ పేదలు, రైతులు, మహిళలు, యువత సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోందని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లు, రైతు సంక్షేమం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్య మరియు విద్యారంగాల్లో చేపడుతున్న కార్యక్రమాలు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని పేర్కొన్నారు.ప్రజల ఆశయాలను నెరవేరుస్తూ, కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తూ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని, వారు సంపూర్ణ ఆరోగ్యంతో మరెన్నో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# రుద్రంగిలో ఇందిరమ్మ ఇండ్లలో ఘనంగా దీపావళి వేడుకలు



**రుద్రంగి నవంబర్ 9 (జనం సాక్షి)**రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలో నిర్మించిన ఇందిరమ్మ ఇండ్లలో దీపావళి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు ఈ వేడుకలు జరిగినట్లు సర్పంచ్ గండి నారాయణ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల ప్రభుత్వమని అన్నారు. పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, సన్న బియ్యం, ఉచిత బస్సు పథకం, పెన్షన్ పథకాలు ఇలా ఎన్నో విధాలుగా పేద ప్రజలకు ఉపయోగపడే పథకాలు ప్రవేశపెడుతుందన్నారు.రుద్రంగిలో నిరుపేదలను గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం జరిగిందని, పేదల సొంతింటి కలను సాకారం చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందని అన్నారు.దీపావళి రోజున పేదల పెన్నిధి అయిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం ఇలాగే మరో పది సంవత్సరాలు అధికారంలో ఉండాలని కోరుకుంటున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ చెలుకల తిరుపతి, మండల అధ్యక్షుడు ఎర్రం గంగనర్సయ్య, ఉప సర్పంచ్ మాడిశెట్టి అభిలాష్,ఆలయ చైర్మన్ సామ మోహన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ గడ్డం శ్రీనివాస్ రెడ్డి,మాజీ జడ్పీటీసీ గట్ల మీనయ్య, ప్యాక్స్ డైరెక్టర్ ధర్నా మల్లేశం, ఎస్సీ సెల్ అధ్యక్షుడు దయ్యాల శ్రీనివాస్, వార్డు మెంబర్లు పుట్టపు మహిపాల్, గుగ్గిల్ల వెంకటేష్, ఎర్రం అరవింద్, ఉప అధ్యక్షుడు అక్కినపెల్లి శ్రీనివాస్, నాయకులు తర్రే లింగం, కొమిరె శంకర్, కేసిరెడ్డి నర్సారెడ్డి, సిరికొండ రవీందర్, దేశవేణి భూమేష్, దువ్వక గంగాధర్, పోగుల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ నగరంలో పర్యటించిన మంత్రులు



## 4.50 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

### కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ - మంత్రి పొన్నం ప్రభాకర్

**కరీంనగర్ బ్యూరో, నవంబర్ 8 (జనంసాక్షి) :** కరీంనగర్ నగరపాలక సంస్థ అభివృద్ధి లో భాగంగా సోమవారం కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నగరంలో పర్యటించారు. నగర ప్రథమ పౌరులు మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు, కమీషనర్ ప్రఫుల్ దేశాయ్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నర్సయ్య, గ్రంథాలయం చైర్మన్ సత్తు మల్లేశంతో కలిసి నగరంలోని 23, 25,26,46 డివిజన్లలో మొత్తం రూ. 4.50 కోట్ల నిధులతో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. నగరంలోని 46 వ డివిజన్ రాంనగర్ లో స్థానిక కార్పోరేటర్ మల్లికార్జున్ రాజేందర్ తో కలిసి యూఐడిఎఫ్ కు చెందిన 1.50 కోట్ల అంచనా తో బాక్స్ డ్రైనేజీ అభివృద్ధి పనులకు భూమీ పూజ చేసి పనులు ప్రారంభం చేశారు. అనంతరం 25, 26వ డివిజన్ల పరిదిలో స్థానిక కార్పోరేటర్లు వైద్యుల అంజన్ కుమార్, గంట శ్రీనివాస్ తో కలిసి సుభాష్ నగర్ లోని బుట్టి రాజారామ్ కాలనీ, ముదిరాజ్ కాలనీ, సుభాష్ నగర్ బైపాస్ రోడ్డు ప్రాంతాల్లో యూఐడిఎఫ్ కు చెందిన రూ. 2 కోట్లతో పైపు లైన్ డ్రైనేజీ లు, సీసీ రోడ్ల నిర్మాణం కు భూమీ పూజ చేసి పనులు ప్రారంభించారు. అనంతరం 23 వ డివిజన్ సీతారాంపూర్ రెడ్డి హాస్టల్ సమీపంలో స్థానిక కార్పోరేటర్ గుమ్మడి రాజ్ కుమార్ తో కలిసి యూఐడిఎఫ్, ఎంజీఎఫ్ కు చెందిన రూ. 1 కోటి నిధులతో మురికి కాలువ పైపు లైన్ డ్రైనేజీ, సీసీ రోడ్డు నిర్మాణం పనులకు భూమీ పూజ చేసి పనులు ప్రారంభించారు. చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని మంత్రులు ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ... పాలకవర్గ సభ్యులు, అధికారులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి నగర అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో కరీంనగర్ ను అభివృద్ధి లో అగ్రస్థానంలో నిలపాలని సూచించారు. నగరంలో పెరుగుతున్న పట్టణీకరణకు అనుగుణ గా అర్బన్ డెవలప్మెంట్ కు అధిక ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి నిధులు తెచ్చి కరీంనగర్ ను అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



**రాయికల్ నవంబర్ జనం సాక్షి :**రాయికల్ మండలం అల్లిపూర్ గ్రామంలో గౌరవనీయులైన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ సహకారంతో సోమవారం రోజున ఆరు లక్షల రూపాయలతో సీసీ రోడ్డు పనులను ప్రారంభించడం జరిగింది. గ్రామాల సమగ్ర అభివృద్ధికి, రవాణా సౌకర్యాల మెరుగుదలకు ఇలాంటి మౌలిక వసతుల కల్పన ఎంతో దోహదపడుతుంది. ఈ శుభ సందర్భాన్ని పురస్కరించుకుని గ్రామ ప్రజలకు మరియు ఈ అభివృద్ధి కార్యక్రమానికి సహకరించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కి అభినందనలు. భవిష్యత్తులో గ్రామం మరింత ప్రగతి పథంలో దూసుకుపోవాలని ఆకాంక్షిస్తున్నాము. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎంబారి గౌతమి వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ జగిత్యాల జిల్లా కార్యదర్శి యం.ఏ.మోఖీద్, వార్డ్ సభ్యులు ఉరుమడ్ల సంధ్య, అట్కాపురం భవాని, మందుల రాధా, ఉరుమడ్ల దీపిక, జాగిరి ప్రశాంత్, నాయకులు మాజీ ఉప సర్పంచ్ సాగర్ రావు, స్పందన, అట్కాపురం గంగశేఖర్, ఉరుమడ్ల సంజీవ్, శ్రీనివాస్, దొబ్బల వేణు, ఎర్రవేణి రవి, గొల్లపెల్లి నరేష్, గ్రామ కార్యదర్శి శేఖర్, కారోబార్ రాజేందర్, కాలనీ వాసులు ఎర్రవేణి లచ్చక్క, రెండ్ల రాజాం, చంద్రయ్య, గంగరాజాం, ఉరుమడ్ల శ్రీను, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# వివిధ దుకాణాల్లో ఘనంగా లక్ష్మీ పూజలు

### దీపావళి వేడుకల్లో పాల్గొన్న వ్యాపారులు, స్థానిక ప్రముఖులు



**గంభీరావుపేట, నవంబర్ 9, జనం సాక్షి:**రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో దీపావళి పండుగను పురస్కరించుకుని దుకాణాలు, వర్తక వ్యాపార సంస్థలు, వాణిజ్య సముదాయాల్లో లక్ష్మీ పూజలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. వ్యాపారులు లక్ష్మీదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తమ వ్యాపారాలు అభివృద్ధి చెందాలని, కుటుంబాల్లో సుఖసంతోషాలు వెల్లివిరియాలని మొక్కుకున్నారు. అనంతరం బాణసంచా కాల్చి దీపావళి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఒకరికొకరు దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ వేడుకల్లో అంబేద్కర్ సంఘాల జిల్లా ఉపాధ్యక్షుడు బండ రమేష్, జనం సాక్షి రిపోర్టర్ పల్లె శ్రీనివాస్, మేకార్తి పత్రిక రిపోర్టర్ బోయ లక్ష్మణ్, జనం న్యూస్ రిపోర్టర్ మల్లేశం, పరుశరాములు గౌడ్, స్వామి గౌడ్ తదితరులు కుటుంబ సమేతంగా పాల్గొని దీపావళి సంబరాలను ఘనంగా నిర్వహించారు.

# రుద్రంగిలో సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



**రుద్రంగి నవంబర్ 9 (జనం సాక్షి)**రుద్రంగి మండల కేంద్రంలోని ఇంద్రాచౌక్ వద్ద ఆదివారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎర్రం గంగ సరసయ్య అధ్వర్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు కేక్ కట్ చేసి, ఒకరికొకరు మిఠాయిలు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు.రుద్రంగి ప్రహ్లాద పర్వతంపై వెలసిన రుద్రంగి ప్రజల ఇలవేల్పు శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులు ముఖ్యమంత్రి పై ఉండి అయరారోగ్యాలతో వర్ధిల్లాలని, వారి నాయకత్వంలో రాష్ట్రం మరింత ప్రగతి పథంలో దూసుకుపోవాలని భగవంతుడిని వేడుకున్నట్లు నాయకులు తెలిపారు.ఈ జన్మదిన వేడుకల్లో రుద్రంగి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చేలుకల తిరుపతి,సర్పంచ్ గండి నారాయణ,ఉప సర్పంచ్ మాడిశెట్టి అభిలాష్,మాజీ ఎంపీటీసీ గడ్డం శ్రీనివాస్ రెడ్డి,నాయకులు ఎర్రం రాజలింగం,శీలం మీనయ్య, ఎర్రం అరవింద్, పుట్టలకు మైపాల్ రెడ్డి,పల్లికొండ వినయ్,ధద్నా మల్లేశం,కేసీ రెడ్డి నర్సిరెడ్డి,పల్లి గంగాధర్, అక్కనపల్లి శ్రీనివాస్,చేలకల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కుర్నాపల్లి గ్రామంలో
## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



**ఎడపల్లి, నవంబర్ 9 ( జనంసాక్షి ) :** ఎడపల్లి మండలం కుర్నాపల్లి గ్రామంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పులి శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో కేకును కట్ చేస్టి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ మధ్యలో కాంగ్రెస్ శ్రేణులు కేకును కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పులి శ్రీనివాస్ రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బిల్ల రామ్మోహన్, కుర్నాపల్లి సర్పంచ్ పరిగే సాయిలు, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు నాగుల రాజు గౌడ్, తహసీల్దార్ దత్తాద్రి, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంజయ్, సహకార సంఘం చైర్మన్ గాంధారి హనుమంత్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మంచినీళ్ల కోసం మండల పరిషత్ కార్యాలయం ముందు నిరసన



**ముస్తాబాద్ నవంబర్ 9 (జనం సాక్షి)**ముస్తాబాద్ మండల కేంద్రం లోని మేజర్ గ్రామపంచాయతీ 8,వార్డ్ లో మంచినీటి సమస్య కొరత తీర్చడం కొరకు మండల పరిషత్ కార్యాలయంలో ప్రజావాణిలో ఫిర్యాదు అందించి నిరసన వ్యక్తం చేశారు. ఎనిమిదో వార్డు కాలనీవాసులు డొక్క కనకరాజు, డొక్క ప్రశాంత్, విద్దోడి సాయి, పర్వతం రాజు, డొక్క శేఖర్ రాజు, మణమ్మ లచ్చవ్వ డొక్కా కనకవ్వ కవిత ముత్తమ్మ రజిని కాలనీవాసులు అగ్గి సంఖ్యలో పాల్గొని మండల పరిషత్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు.

## కులం పేరుతో దూషించిన ఇద్దరు వ్యక్తులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు



**కథలాపూర్ నవంబర్ 8 (జనం సాక్షి)**కథలాపూర్ మండలంలోని తండ్రియల క్రాస్ రోడ్ వద్ద జరిగిన ఘర్షణలో కులం పేరుతో దూషించిన తాండ్రయల కి చెందిన ఇద్దరు వ్యక్తులపై తూర్తి కి చెందిన లొడ్య గణేష్ అను వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు సంఘటన స్థలాన్ని పరిశీలించిన మెటీపెల్లి డిఎస్పి రాములు ఆదివారం పరిశీలించి కేసుకు సంబంధించిన వివరాలు బాధితులను విచారణ జరపడం జరిగింది. డిఎస్పి రాములు తో కోరుట్ల సీ ఐ కొమ్ము తిరుపతి కథలాపూర్ రవికిరణ్ తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పేకాటపై బోధన్ రూరల్ పోలీసుల ప్రత్యేక దాడులు 8 కేసులు నమోదు



**బోధన్, నవంబర్ 9 ( జనంసాక్షి ) :** బోధన్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో 07.11.2026 నుండి 09.11.2026 వరకు అక్రమ పేకాట స్థావరాలపై పోలీసులు ప్రత్యేక దాడులు నిర్వహించారు. సంగం, మంధర్నా, పెగడపల్లి, సాలూర, ఆమ్దాపూర్ గ్రామాల్లో నిర్వహించిన దాడుల్లో డబ్బులు పందెంగా పెట్టి మూడు ముక్కల పేకాట (టీన్ పట్టీ) ఆడుతున్న వారిపై మొత్తం 8 కేసులు నమోదు చేసి, 47 మందిని అరెస్ట్ చేశారు. ఈ దాడుల్లో మొత్తం రూ 99,610/- శ్రీస్వాధీనం చేసుకున్నారు. పేకాట నిర్వహణపై సమా చారం ఉంటే పోలీసులకు తెలియజేయాలని బోధన్ రూరల్ సీఐ రాజశేఖర్ కోరారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసుకోవాలి
## కలెక్టర్ ఇలా త్రిపాఠి



**ఎడపల్లి, నవంబర్ 9 ( జనంసాక్షి ) :** ఎడపల్లి మండలం కుర్నాపల్లి గ్రామంలో ఆదివారం నిర్వహించిన 'మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి' కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ భుజంగరావుతో కలిసి పాల్గొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ఇంటి నిర్మాణం పూర్తి చేసుకున్న లబ్ధిదారు ఎల్.లిఖిత ఇంట్లో ఆమె కుటుంబ సభ్యులతో కలిసి దీపావళి వేడుకల్లో పాల్గొన్నారు. లబ్ధిదారుకు, ఆమె కుటుంబ సభ్యులకు కలెక్టర్ దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. మామిడి తోరణాలు, అరటి బోదెలు, బంతిపూల మాలలతో అందంగా ముస్తాబు చేసిన ఇందిరమ్మ ఇళ్లు దీపావళి శోభతో దేదీప్యమానంగా వెలుగులు విరజిమ్మాయి. ఇళ్ల వాకిళ్లలో వేసిన అందమైన ముగ్గులు రంగురంగుల హరివిల్లులను తలపించాయి. కలెక్టర్‌తో పాటు అధికారులు, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు కలిసి సంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించిన అనంతరం బాణాసంచా కాలుస్తూ దీపావళి సంబరాలను జరుపుకున్నారు.ప్రభుత్వ ఆర్థిక సహకారంతో సొంతింటి కలను సాకారం చేసుకున్న తమ ఇంట్లో తొలి దీపావళి పండుగను జిల్లా ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి జరుపుకోవడం పట్ల లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, ప్రతి కుటుంబానికి సొంత ఇల్లు కలిగి ఉండటం చిరకాల వాంఛ అని అన్నారు. ఈ విషయాన్ని గుర్తించిన ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు. ఎవరికి రూపాయి కూడా ఇవ్వాల్సిన అవసరం లేకుండా పూర్తి పారదర్శకంగా పథకాన్ని అమలు చేస్తున్నామని, నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో ఇంటి నిర్మాణ ప్రగతిని అనుసరిస్తూ నాలుగు దశలలో రూ.5 లక్షల చొప్పున ఆర్థిక సహాయం జమ చేస్తున్నామని తెలిపారు.ప్రభుత్వ సహకారంతో సొంతింటి కలను సాకారం చేసుకుని, దివ్వెల వెలుగులతో లబ్ధిదారులు సొంతింట్లో తొలి దీపావళి పండుగను జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని కలెక్టర్ హర్షం వ్యక్తం చేశారు. మిగతా లబ్ధిదారులు కూడా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని, ప్రభుత్వ యంత్రాంగం తరపున అన్ని విధాలా సహకారం అందిస్తామని భరోసా కల్పించారు. ఇందిరమ్మ లబ్ధిదారులకు స్వయం సహాయక సంఘాల ద్వారా ఇంటి నిర్మాణానికి రుణాలు అందజేయిస్తున్నామని తెలిపారు. ఇళ్లు మంజూరైన వారందరూ సకాలంలో నిర్మాణాలను పూర్తి చేసుకునేలా ఇందిరమ్మ కమిటీలు ప్రత్యేక చొరవ చూపాలని సూచించారు. అర్హులైన వారికి మరో వారం, పది రోజుల్లో రెండో విడతలో ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని కలెక్టర్ ప్రకటించారు. గుడిసెలు లేని రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దాలనే ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా మలిదశ ఇళ్ల మంజూరులో గుడిసెల్లో నివసిస్తున్న వారికి తొలి ప్రాధాన్యత కల్పిస్తామని తెలిపారు. జిల్లాలో ఎక్కడైనా ఎవరైనా గుడిసెల్లో నివసిస్తున్నట్లయితే, వారి వివరాలను తమ దృష్టికి తీసుకురావాలని ఇందిరమ్మ కమిటీలను కోరారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం త్వరలోనే చేయూత పథకం కింద కొత్త పెన్షన్లు కూడా మంజూరు చేయనుందని కలెక్టర్ తెలిపారు.ఎల్‌నినో ప్రభావంతో నెలకొన్న వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో నీటి వనరులను పొదుపుగా వినియోగించుకోవాలని రైతులకు సూచించారు. కాగా, కుర్నాపల్లి గ్రామంలోని మరో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారు జి.ప్రియాంక ఇంటి వద్ద అదనపు కలెక్టర్ భుజంగరావు 'మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి' కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులతో కలిసి దీపావళి వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గృహ నిర్మాణ సంస్థ ఇన్‌చార్జి ప్రాజెక్టు డైరెక్టర్, జిల్లా రెవెన్యూ అధికారిణి గీత, మండల ప్రత్యేక అధికారి (డీఆర్డీఓ) సాయన్న, బోధన్ ఆర్డీఓ విజయకుమారి, స్థానిక సర్పంచ్ పరిగే సాయిలు, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు నాగుల రాజు గౌడ్, హౌసింగ్ డీఈ గంగాధర్, ఎంపీడీఓ శంకర్‌నాయక్, తహసీల్దార్ దత్తాద్రి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పులి శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బిల్ల రాంమోహన్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంజయ్, సహకార సంఘం చైర్మన్ గాంధారి హనుమంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మసీదు వీధిలో రోడ్డు కష్టాలకు స్వస్తి



**కరీంనగర్ కల్చరల్, నవంబర్ 09,( జనం సాక్షి):**నగరంలోని 54వ డివిజన్ పరిధిలో మసీదు వీధి ఎస్.ఆర్.డి.జి.స్కూల్ నుంచి ఓల్డ్ బైపాస్ వరకు రోడ్డు సమస్యకు ఎట్టకేలకు పరిష్కారం లభించింది.రూ.50 లక్షల వ్యయంతో నూతన రహదారి నిర్మాణ పనులు పూర్తికావడంతో స్థానిక ప్రజలకు ఎన్నో ఏళ్లుగా ఎదురవుతున్న ఇబ్బందులు తొలగిపోయాయి.కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్,నగర మేయర్ కొలగాని శ్రీనివాస్,డిప్యూటీ మేయర్ సునీల్ రావు సహకారంతో డివిజన్ అభివృద్ధి నిధుల నుంచి నిధులు కేటాయించి రోడ్డు నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేశారు.ఎన్నికల్లో విజయం సాధించిన వెంటనే స్థానిక కార్పొరేటర్ గొట్టేముక్కుల ఉమా రాణి వెంకటరమణ ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తూ ఈ రహదారి నిర్మాణాన్ని చేపట్టారు.దశాబ్దాలుగా రోడ్డు అధ్వాన్నంగా ఉండటంతో ఇబ్బందులు పడుతున్న స్థానికులు నూతన రహదారి నిర్మాణంతో హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మసీదు కమిటీ సభ్యులు ,కాలనీవాసులు,ప్రాంత ప్రముఖులు కార్పొరేటర్ ఉమా రాణి వెంకటరమణను శాలువాలు,పూలమాలలతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ ఉమా రాణి వెంకటరమణ మాట్లాడుతూ డివిజన్ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు.ఎన్నికల వరకే రాజకీయాలు పరిమితం కావాలని,డివిజన్ అభివృద్ధి విషయంలో పార్టీలకతీతంగా అందరూ కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. అందరి సహకారంతోనే ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించి డివిజన్‌ను సమగ్రంగా అభివృద్ధి చేయగలమని ఆమె పేర్కొన్నారు. దశాబ్దాల సమస్యకు పరిష్కారం లభించడంతో మసీదు వీధి ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తూ కార్పొరేటర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# కమాన్‌పూర్‌లో అలాయి బలాయి వేడుకలు



**కమాన్ పూర్ నవంబర్ 09, (జనంసాక్షి)** : పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రంలో స్థానిక బస్టాండ్ అంబేద్కర్ విగ్రహ ఆవరణలో వన్ వరల్డ్ వన్ పీపుల్ వ్యవస్థాపకుడు రానవేణి లక్ష్మణ్ ఆధ్వర్యంలో అలై బలయీ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. దీపావళి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం రోజు నిర్వహించిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి గాండ్ల మోహన్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు కమాన్ పూర్ మండల బిఆర్ఎస్ అధ్యక్షులు తాటికొండ శంకర్, బిజెపి మాజీ ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు మొలుమూరి శ్రీనివాస్, బిఆర్ఎస్ యువత అధ్యక్షులు బొమ్మగాని అనిల్, బిజెపి జిల్లా నాయకులు మచ్చగిరి రాము, బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు నల్లవెల్లి శంకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు భూంపల్లి రాజయ్య, మత్స్య శాఖ చైర్మన్ గడప కృష్ణమూర్తి పాల్గొని అలైబాలయీ కార్యక్రమం గురించి మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసినందుకు కార్యక్రమ సభ అధ్యక్షుడు వడ్లకొండ తిరుపతి గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో చత్రపతి శివాజీ వ్యవస్థాపకుడు జంగపల్లి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు నగనూరి నరసయ్య, కాంగ్రెస్ బిజెపి జిల్లా నాయకులు మల్లారపు అరుణ్ కుమార్, జంగపల్లి అజయ్, దాసరి సురేందర్, గుర్రం లక్ష్మీమల్లు, నక్క శంకర్, హెచ్ఎంఎస్ నాయకులు హెచ్ ఎం స్ నాయకులు నజీమ్, పిన్నింటి రవీందర్ రెడ్డి తీగల శ్రీధర్ చత్రపతి శివాజీ అధ్యక్షులు మల్యాల శేఖర్, దాసరి రామచందర్, మెకానిక్ సత్యం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

### కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించిన పట్టణ కాంగ్రెస్ శ్రేణులు



**జమ్మికుంట, నవంబర్ 9** (నినాదం)తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఈ నెల 8న జమ్మికుంట పట్టణంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సుంకరి రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పార్టీ నాయకులు, కార్యకర్తలు పరస్పరం కేక్ తినిపించుకుంటూ సంబరాలు జరుపుకున్నారు.అనంతరం సుంకరి రమేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ పాలన సాగిస్తోందన్నారు. ఎన్నికల హామీల అమలులో భాగంగా ఆరు గ్యారెంటీల ద్వారా అర్హులైన పేద, మధ్యతరగతి కుటుంబాలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రైతు సంక్షేమ పథకాలు, సన్నబియ్యం పంపిణీ వంటి కార్యక్రమాలు ప్రజలకు ప్రయోజనం చేకూరుస్తున్నాయని తెలిపారు. ముఖ్యమంత్రి ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు ప్రజలకు సేవలందించాలని, రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఎగ్జిక్యూటివ్ సభ్యుడు సాయిని రవి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు వీరమనేని పరశురామారావు, దుబ్బ మల్లన్న, ముద్దమల్ల రవి, మొలుగూరి సదయ్య, పొన్నగంటి రవీందర్, దొడ్డి శ్రీకాంత్, పొన్నగంటి మల్లయ్య, దేశిని కోటి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పూదరి రేణుక, పార్టీ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.అనంతరం జమ్మికుంట పట్టణ, మండల ప్రజలకు సుంకరి రమేష్ దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

# దీపావళి పూట ఇందిరమ్మ ఇళ్లలో కాంతుల విరజిల్లు

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇండ్లలో సంబరాల వేడుక



**కథలాపూర్ నవంబర్ 9 (జనం సాక్షి)**దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని చీకటిపై వెలుగు చెడుపై మంచి విజయానికి చిహ్నంగా ఈ రోజున ఘనంగా పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారు, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు కథలాపూర్ మండలం భూషణరావుపేట గ్రామంలో మొదటి విడతలో ఇందిరమ్మ ఇండ్లను పొందుకొని అట్టి నూతన గృహాలలో శనివారం రోజు స్థానిక ఫ్యాక్స్ చైర్మన్ గడ్డం స్వామి రెడ్డి,కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు తలారి మోహన్ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి స్వీట్ పంపిణీ చేశారు,ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ ఎన్నో దశాబ్దాల సొంతింటి కలను ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో స్థానిక శాసన సభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కృషితో తాము నిర్మించుకున్నామని ఎన్నో ప్రభుత్వాలు మారిన తమ సొంతింటి కలను నెరవేర్చలేకపోయారని ఇప్పుడు తమ జీవితకాల స్వప్నం ఇందిరమ్మ ఇల్లు నిర్మాణంతో నెరవేరిందని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి స్థానిక శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ, ఇందుకు సహకరించిన స్థానిక కాంగ్రెస్ నాయకులకు ఇందిరమ్మ కమిటీ సభ్యులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు, ఇటీ కార్యక్రమంలో స్థానిక ఉప సర్పంచ్ గంగా పోషయ్య కార్యదర్శి నరేష్, మాజీ సర్పంచ్ కూన సులోచన శ్రీనివాస్, కారోబార్ అంబల్ల అశోక్ డైరెక్టర్లు వాటి రాజారెడ్డి అశోక్ వార్డు సభ్యులు ఫాతిమా బి,అంగన్వాడి టీచర్స్ అల్లాడి సంధ్యారాణి కూన శారద ఆశా వర్కర్లు కారంగుల రాజ్యలక్ష్మి, సి ఎ బత్తిని లావణ్య,లతోపాటు కాంగ్రెస్ నాయకులు సోమిడి ప్రభుదాస్,లతోపాటు పలువురు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రామగుండం నగరాన్ని అద్భుతంగా అభివృద్ధి చేస్తా



### రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

#### శివాజీనగర్ కూరగాయల మార్కెట్‌లో నూతన రోడ్లు, షెడ్ ప్రారంభం

**గోదావరిఖని, జనంసాక్షి:** రామగుండం నగర అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని, రామగుండం ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి అద్భుత నగరంగా తీర్చిదిద్దుతానని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ అన్నారు. గోదావరిఖనిలోని శివాజీనగర్ కూరగాయల మార్కెట్‌లో నూతనంగా నిర్మించిన రోడ్లు, షెడ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శివాజీనగర్ కూరగాయల మార్కెట్‌లో ప్రజలు, వ్యాపారులకు సౌకర్యవంతంగా ఉండేలా నాణ్యమైన రోడ్లు నిర్మించడంతో పాటు నూతన షెడ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.రామగుండం ప్రాంత ప్రజలందరూ అభివృద్ధిని ఆకాంక్షిస్తూ సహకరించాలని, రాజకీయాలకు అతీతంగా నగర అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. ప్రతిపక్షాలు ఎన్ని ఆరోపణలు చేసినా వాటికి మాటలతో కాకుండా అభివృద్ధి పనులు చేసి చూపించడం ద్వారానే సమాధానం చెబుతామని స్పష్టం చేశారు.రామగుండం ప్రాంతాన్ని కేవలం పారిశ్రామిక ప్రాంతంగానే కాకుండా ఒక గొప్ప వైద్య కేంద్రంగా, వ్యాపార కేంద్రంగా, విద్యా కేంద్రంగా, ఉద్యోగ అవకాశాలకు నిలయంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజలకు అవసరమైన అన్ని సదుపాయాలు కల్పిస్తూ రామగుండం అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నగర మేయర్ మహంకాళి స్వామి, డిప్యూటీ మేయర్ పాతపల్లి ఎల్లయ్య, కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎండీ ముస్తఫా, స్థానిక 39వ డివిజన్ కార్పొరేటర్ తిప్పారపు మానస శరత్, పలువురు కార్పొరేటర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, హోల్‌సేల్, రిటైల్ వ్యాపారులు, చిరు వ్యాపారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

### జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్



**రాజన్న సిరిసిల్ల బ్యూరో, నవంబర్ 09(జనం సాక్షి):**ప్రజావాణిలో ప్రజలు సమర్పించే దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఆదేశించారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి అదనపు కలెక్టర్ హాజరై ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు.దరఖాస్తులను పెండింగ్ లో ఉంచకుండా చూడాలని, ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.ప్రజావాణికి మొత్తం 66 దరఖాస్తులు వచ్చాయి. ఇట్టి ప్రజావాణిలో జిల్లా రెవెన్యూ అధికారి జయశ్రీ, తదితరులు పాల్గొన్నారు.

## ముస్తాబాదులో భక్తులకు దర్శనమిస్తున్న శివకేశవులు



**ముస్తాబాద్ నవంబర్09( జనం సాక్షి)** మండల కేంద్రంలోని శివకేశవ ఆలయంలో దీపావళి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పూజలతో పాటు దీపావళి వేడుకలు ఘనంగా నిర్వహించారు అనంతరము స్వామివారి ఉత్సవ విగ్రహాలను పురవీధుల్లో భక్తుల భజనలు మహిళల మంగళహారతులతో నీరాజనాలు పలికారు ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులతోపాటు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని దేవదేవుల ఆశీస్సులకు అందుకున్నారు మంగళహారతులతో మహిళలు స్వామివారిని స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మట్టా వెంకటేశ్వర్ రెడ్డి పాలకపర్గ సభ్యులతో పాటు వివిధ పార్టీల నాయకులు ఏళ్ల బాల్‌రెడ్డి సంతోష్ రావు నరసింహారెడ్డి భరత్ నల్ల నరసయ్య భరత్ ల బాలయ్య వివిధ పార్టీల నాయకులు పాల్గొని పురవీధుల్లో జరిగిన పల్లకి సేవలో పాల్గొని దేవదేవుని ఆశీస్సులు పొందారు ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ మట్టా వెంకటేశ్వర్ రెడ్డి కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి స్థానిక ఎస్సీ జ్యోతి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు, పాలకవర్గంతో పాటు భక్తులు పాల్గొనడం సంతోషకరమని దైవ కార్యక్రమంలో పార్టీలకతీతంగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## అల్లీపూర్‌లో రూ.6 లక్షలతో సీసీ రోడ్డు పనులు ప్రారంభం



**రాయికల్ నవంబర్ జనం సాక్షి :**జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ సహకారంతో రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామంలో రూ.6 లక్షల నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను సోమవారం గ్రామ సర్పంచ్ ఎంబారి గౌతమి వెంకటేష్ ప్రారంభించారు. గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధి, రవాణా సౌకర్యాల మెరుగుదలకు ప్రాధాన్యతనిస్తున్నట్లు తెలిపారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జగిత్యాల జిల్లా కార్యదర్శి ఎం.ఏ. మోఖీద్, వార్డు సభ్యులు ఉరుమడ్ల సంధ్య, అట్కాపురం భవాని, మందుల రాధా, ఉరుమడ్ల దీపిక, జాగిరి ప్రశాంత్, మాజీ ఉప సర్పంచ్ సాగర్ రావు, స్పందన, అట్కాపురం గంగశేఖర్,ఉరుమడ్ల సంజీవ్, శ్రీనివాస్, దొబ్బల వేణు, ఎర్రవేణి రవి, గొల్లపెల్లి నరేష్, గ్రామ కార్యదర్శి శేఖర్, కారోబార్ రాజేందర్, కాలనీ వాసులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## రీడ్ ఇండియా పోటీల్లో శ్రీ భాషిత విద్యార్థులు రెండో రౌండ్‌కు ఎంపిక



**ఆర్మూర్, నవంబర్ 9 (జనంసాక్షి):**ఆర్మూర్ పట్టణంలోని శ్రీ భాషిత పాఠశాల కు చెందిన విద్యార్థినులు ప్రతిష్టాత్మకమైన రీడ్ ఇండియా సెలబ్రేషన్ జాతీయ స్థాయి పుస్తక పఠన పోటీలలో మొదటి రౌండ్‌ను విజయవంతంగా పూర్తి చేసి,రెండో రౌండ్‌కు అర్హత సాధించి పాఠశాలకు గర్వకారణంగా నిలిచారు.ఇంతటి ప్రతిష్టాత్మకమైన పోటీలలో శ్రీ భాషిత పాఠశాలకు చెందిన 7వ తరగతి విద్యార్థినులు అనియా నజాత్ ఖాన్,సలాహుద్దీన్, తజ్మీన్ నజాహా మొదటి రౌండ్‌లో ప్రతిభ కనబరిచి రెండో రౌండ్‌కు ఎంపికైనందున కృషి, పట్టుదల,పుస్తక పఠనంపై ఆసక్తిని ప్రశంసించారు..ఈ కార్యక్రమంలో విద్యార్థినులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఇంటింటా దీపావళి వేడుకలు



**కమాన్ పూర్, నవంబర్ 9, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలంలో దీపావళి పండుగ సందర్భంగా ఇంటింటా దీపావళి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో మహిళలు ఉదయాన్నే తలస్నానం చేసి, కొత్త బట్టలు ధరించి నోములు, లక్ష్మి పూజలు చేశారు. ఇంటి ముంగిట్లో రంగురంగుల ముగ్గులు వేసి, మామిడి తోరణాలు కట్టి, దీపాలతో అలంకరించారు. లక్ష్మీదేవి ఫోటోకు పసుపు కుంకుమ, పూలు, పండ్లు, పాయసం, గారెలు, బూరెలు నైవేద్యంగా పెట్టి ప్రత్యేక పూజలు చేశారు.

## గడ్కోల్‌లో ఇందిరమ్మ ఇంటిలో ఘనంగా దీపావళి సంబరాలు



**సిరికొండ, నవంబర్ 9 జనం సాక్షి:**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు, ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి సూచనలతో సిరికొండ మండలంలోని గడ్కోల్ గ్రామంలో 'మా ఇందిరమ్మ ఇంటిలో దీపావళి' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. డీసీసీ ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇంటిలో దీపాలు వెలిగించి, లబ్ధిదారులతో కలిసి దీపావళి సంబరాల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సంద్ర లత శంకర్, ఉపసర్పంచ్ రొక్కం సంపత్ రెడ్డి, వార్డు సభ్యులు గంభీరావుపేట అఖిల్, తలారి హేమంత్, అరిగెల సావిత్రి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బాకారం రవి, పెద్దవల్గొట్ నర్సింగ్, రామడుగు సంతోష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జాన్కంపేట్ భాస్కర్ రెడ్డి, చిన్నకొండయ్య, గొల్ల లింబన్న, కలిగోట నర్సారెడ్డి, జేసీ బాలయ్య, బాణావత్ మోహన్, నిమ్మల నీరజ్ రెడ్డి, పార్వతి రవి గౌడ్, నిమ్మల కపిల్ రెడ్డి, చిలుకూరి ప్రసాద్ రెడ్డి, జాన్కంపేట్ బసంత్ రెడ్డి, మల్కి సంజీవ్, గొల్ల రవి, వెల్మ శ్రీనివాస్ రెడ్డి, వెల్మ రాజేందర్ రెడ్డి, కట్ట గవస్కర్, తలారి విజయ్, లింగంపల్లి స్వామి, మేకల సుమన్ తదితర గ్రామ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై దాడి
### నలుగురిపై కేసు నమోదు



**పెద్ద కొడపగల్ నవంబర్ 09 (జనంసాక్షి):** మండలంలోని కాటేపల్లి గ్రామంలో పేకాట ఆడుతున్నట్లు సమాచారం మేరకు సోమవారం రైడ్ నిర్వహించినట్లు ఎస్ఐ అరుణ్ కుమార్ తెలిపారు. నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి 2420 రూపాయలు, 4 మొబైల్ ఫోన్‌లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వారిపై తెలంగాణ గేమింగ్ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేసినట్లు తెలిపారు. హైవే పరిసర అటవీ ప్రాంతాల్లో అసాంఘిక కార్యకలాపాలను అరికట్టేందుకు డ్రోన్ కెమెరాతో నిఘా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పేకాట ఆడడం, మద్యం సేవించడం, ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులను గుర్తించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడమే డ్రోన్ సర్వేలైన్స్ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ప్రజాశాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా అనుమానాస్పద ప్రాంతాలపై నిరంతరం నిఘా కొనసాగిస్తామని అన్నారు. పేకాట ఆడితే కఠిన చర్యలు తప్పవని, పేకాట ఆడితే సమాచారం ఇవ్వాలని, తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లు స్వాధీనం నలుగురిపై కేసు నమోదు



**కరీంనగర్, క్రైమ్ నవంబర్ 09 ( జనంసాక్షి ) :** కరీంనగర్ రూరల్ పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తున్న సమయంలో దుర్శేడ్ గ్రామం వద్ద ఇసుక లోడుతో వస్తున్న ఒక ట్రాక్టర్‌ను పోలీసులు ఆపి తనిఖీ చేశారు. సదరు ట్రాక్టర్ యజమాని ఇలియాస్ కాగా, డ్రైవర్ కాలువల కృష్ణగా గుర్తించారు. ట్రాక్టర్‌లో తరలిస్తున్న ఇసుకకు సంబంధించి ప్రభుత్వ అనుమతి పత్రాలు లేకపోవడంతో వారిని విచారించగా, గొల్లపల్లి మానేరు వాగు నుంచి ఎలాంటి అనుమతి లేకుండా అక్రమంగా ఇసుకను తరలించి కరీంనగర్‌లో అధిక ధరకు విక్రయించేందుకు తీసుకువస్తున్నట్లు తెలిపారు.అదే సమయంలో బొమ్మకల్ లారీ అసోసియేషన్ వద్ద మరో ఇసుక ట్రాక్టర్‌ను పోలీసులు గుర్తించి తనిఖీ చేయగా, ట్రాక్టర్ యజమాని కొల్లూరి రఘు, డ్రైవర్ నిశాంత్‌గా గుర్తించారు. వీరు కూడా గొల్లపల్లి మానేరు వాగు నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్నట్లు విచారణలో వెల్లడైంది.దీంతో రెండు ట్రాక్టర్లను పోలీసులు స్వాధీనం చేసుకొని, నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం పంచనామా నిర్వహించి పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేశారు. నిందితులపై చట్టప్రకారం చర్యలు తీసుకొని తదుపరి విచారణ నిమిత్తం కోర్టులో హాజరు పరచడం జరుగుతుంది.ప్రభుత్వ అనుమ తులు లేకుండా ఇసుకను అక్రమంగా తవ్వడం, రవాణా చేయడం చట్టరీత్యా నేరమని, ఇలాంటి చర్యలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుం టామని కరీంనగర్ రూరల్ పోలీసులు హెచ్చరిస్తున్నారు.

# అభివృద్ధిని అడ్డుకుంటే దేనికైనా సిద్ధం

### బండి సంజయ్, పొన్నం ప్రభాకర్ విమర్శలకు మాజీ మేయర్ రవీందర్ సింగ్ కౌంటర్



**కరీంనగర్ టౌన్, నవంబర్ 09, ( జనం సాక్షి)** డంప్‌యార్డ్ అంశంపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ చేస్తున్న విమర్శలపై కరీంనగర్ మాజీ మేయర్, తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ మాజీ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్ తీవ్రంగా స్పందించారు. అభివృద్ధిని అడ్డుకోవాల్సిన దుస్థితి బీఆర్ఎస్‌కు లేదని, చేతనైతే ఆధారాలతో కేసులు పెట్టి విచారణ జరిపించాలని సవాల్ విసిరారు. నగర బీఆర్ఎస్ కార్పొరేటర్లతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.కేసీఆర్ నాయకత్వంలో, మాజీ మంత్రి గంగుల కమలాకర్ హయాంలో కరీంనగర్‌కు వందల కోట్ల నిధులు తీసుకొచ్చి మౌలిక వసతులు, అభివృద్ధి పనులు చేపట్టిన ఘనత బీఆర్ఎస్‌దేనని పేర్కొన్నారు. కాంట్రాక్టర్లను ఎవరు భయపెడుతున్నారు, అభివృద్ధి పనులను ఎవరు అడ్డుకుంటున్నారో దర్యాప్తు చేయించాలని అన్నారు. కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలో ఉన్న వారు పోలీస్, సీఐడీ, సీబీఐ వంటి దర్యాప్తు సంస్థల ద్వారా నిజాలు నిగ్గు తేల్చాలని సవాల్ చేశారు.ఆధారాలు లేకుండా బీఆర్ఎస్‌పై ఆరోపణలు చేస్తూ రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారని విమర్శించారు. కరీంనగర్ ప్రజలకు ఎవరు అభివృద్ధి చేశారో, ఎవరు రాజకీయాలు చేస్తున్నారో తెలుసన్నారు. నిందా రోపణలు మానుకుని డంప్‌యార్డ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో నగర ప్రజలతో కలిసి బీజేపీ, కాంగ్రెస్ ద్వంద్వ వైఖరిని ప్రజల్లో ఎండగడతామని హెచ్చరించారు.ఈ సమావేశంలో నగర బీఆర్ఎస్ కార్పొరేటర్లు, పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

### రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ



**గంభీరావుపేట, నవంబర్ 9, జనం సాక్షి:**రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మహమ్మద్ హమీద్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, టపాసులు కాల్చి నాయకులు, కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ అన్ని నియోజకవర్గాల అభివృద్ధికి కృషి చేస్తున్నారని కొనియాడారు. సిరిసిల్ల నియోజకవర్గంలో కేకే మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అభివృద్ధి నిధులు మంజూరవడం శుభపరిణామమని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో ఆయన నాయకత్వంలో నియోజకవర్గం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పర్వ హనుమాన్లు, పీఏసీఎస్ చైర్మన్ వేశాల వెంకటి, ఏఎంసీ ఉపాధ్యక్షుడు మేడ భాస్కర్, పీఏసీఎస్ ఉపాధ్యక్షులు భూమక్క, బలరాం రెడ్డి, ఆనంద్, బుచ్చయ్య, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గంగి స్వామి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎలుక రాజు, రాజనర్సింహారెడ్డి, ఓరుగంటి నర్సింలు, రాజాబోయిన లచ్చయ్య, కూడలి లచ్చయ్య, లింగన్నపేట ఉపసర్పంచ్ రామచంద్రరెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్లు అజ్మీర భాస్కర్, మహేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పెద్దవేని మల్లయ్య, ముఖ్య మురళి, గాడిచర్ల శ్రీనివాస్, మల్లారెడ్డిపేట సర్పంచ్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఇందిరమ్మ ఇళ్ల దీపావళి సంబరాలు

### పేదల ఇంటి కలను నెరవేర్చిన సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు



**గంభీరావుపేట, నవంబర్ 9, జనం సాక్షి:**రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల వ్యాప్తంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇళ్ల దీపావళి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా లింగన్నపేట గ్రామంలో సర్పంచ్ పిట్ల ఎల్లయ్య, ఎంపిఓ శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు జోగు సురేష్, గ్రామ శాఖ అధ్యక్షులు అల్లెపు రమేష్.తో కలిసి ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో దీపావళిసంబరాలు నిర్వహించారు. ఈ సంద ర్భంగా లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు.పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ శ్రీనివాస్, గ్రామ కార్యదర్శి ప్రవీణ్, వార్డు సభ్యులు, మోతే వెంకటస్వామి, సుభాషి నర్సింలు,మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు జోగు సురేష్, గ్రామ ఉపాధ్యక్షుడు, గంగి స్వామి, కాసా శ్రీనివాస్ హోసన్నగారి శ్రీనివాస్, జనరల్ సెక్రటరీ తాజుద్దీన్, సుద్దాల సాయి, ఇర్ఫాన్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.

# చిట్టి చేతులతో మొక్క నాటిన చిన్నారి..!

**○ పచ్చని భవిష్యత్తుకు వేసిన తొలి అడుగు ○ గ్రీన్ ఇండియా చాలెంజ్‌లో మరో జనరేషన్**

**○ మనుమడి చేతుల మీదుగా మొక్క నాటించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**

**మంథని, నవంబర్ 09, (జనంసాక్షి) :**
చిన్నారి చేతిలో మొక్క.. పర్యావరణ పరిరక్షణకు మరో చిన్ని అడుగు.. ఆటపాటల వయసులోనే ప్రకృతిపై మమకారం పెంచుకుంటూ మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ మనవడు దేవ్యాన్ బాబు మొక్క నాటి అందరినీ ఆకట్టుకుంటున్నాడు.. తాతయ్య పుట్ట మధూకర్, నానమ్మ శైలజ, తల్లి కుషాలి సమక్షంలో దేవ్యాన్ బాబు స్వగృహమైన రాజగృహాలో దీపావళి పండుగ సందర్భంగా మొక్క నాటారు. పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపొందించడమే లక్ష్యంగా గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌లో భాగంగా రాజ్యసభ మాజీ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు



ఇచ్చిన పిలుపులో మరో జనరేషన్ అడుగు పెట్టించారు పుట్ట దంపతులు... చిన్నతనంలోనే మొక్కల పెంపకం, ప్రకృతి పరిరక్షణపై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో కుటుంబ సభ్యులు చిన్నారిని ప్రోత్సహించినట్లు తెలిపారు. నేడు నాటిన చిన్న మొక్క రేపు మహావృక్షంగా ఎదిగి పర్యావరణానికి మేలు చేస్తుందనే గొప్ప సందేశాన్ని ఈ చిన్నారి చేతుల మీదుగా చేసి చూపించారు. ఆనాడు తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ హరితహారం పేరుతో మొక్కలు నాటి సంరక్షించాలనే పిలుపు ఇవ్వగా తాజాగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించాలని, భావితరాలకు పచ్చని ప్రకృతిని అందించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.





## తూంపల్లి విద్యార్థినుల హాకీ ప్రతిభ.. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

సిరికొండ, నవంబర్ 9 జనం సాక్షి:
రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు తూంపల్లి విద్యార్థినులు ఎంపికై తమ క్రీడా ప్రతిభను చాటుకున్నారు. కామారెడ్డి జిల్లా గర్గుల్‌లో నిర్వహించిన ఉమ్మడి జిల్లా స్థాయి హాకీ ఎంపిక పోటీల్లో తూంపల్లి విద్యార్థినులు ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించారు. ఈ పోటీల్లో సంధ్య, పవళి, జయశ్రీ, భావన, శ్రావణి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. అదేవిధంగా వాహిని, గంగ, ప్రవస్థి స్టాండ్‌బై క్రీడాకారిణులుగా ఎంపికైనట్లు పీడీ సదక్ నగేష్ తెలిపారు.ఈ నెల 13, 14, 15 తేదీల్లో కామారెడ్డి జిల్లా బీబీపేటలో రాష్ట్రస్థాయి హాకీ పోటీలు నిర్వహించనున్నారు. ఉమ్మడి జిల్లా స్థాయి ఎంపిక పోటీల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల విద్యార్థినులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థినులను ఎంఈఓ రాములు, ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు మనోహర్ అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీల్లోనూ ఉత్తమ ప్రతిభ కనబరిచి పతకాలు సాధించి పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## కరీంనగర్‌లో గుర్తుతెలియని వ్యక్తి మృతి కలకలం

**కరీంనగర్, క్రైమ్ నవంబర్ 09 ( జనంసాక్షి ) :**
కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలోని రూ. 5 భోజన విక్రయ కేంద్రం వద్ద సోమవారం ఉదయం 8 గంటల సమయంలో సుమారు 60 నుండి 65 సంవత్సరాల వయస్సు గల ఓ అపరిచిత మగ వ్యక్తి మృతి చెంది పడి ఉన్నట్లు కరీంనగర్ టూ టౌన్ పోలీసులకు సమాచారం అందగా ఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించడం జరిగింది.



## ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**కమాన్ పూర్, నవంబర్ 9, (జనంసాక్షి) :**
పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. పాలకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముక్కెర శ్రీనివాస్ ఆధ్వర్యంలో, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సూర సమ్మయ్య నేతృత్వంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు పర్షవేణి శ్రీనివాస్, ఎంపీపీ గంగాధర్ రమేష్, సర్పంచులు, ఉప సర్పంచులు, వివిధ విభాగాల నాయకులు, గ్రామ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు.

## వావిలాల,బిజిగిరి షరీఫ్ గ్రామాలలో ఎంవీఏ పవర్ ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు

**జమ్మికుంట,నవంబర్ 9 (జనంసాక్షి):**
వావిలాల, బిజిగిరి షరీఫ్ 33/11 కేవీ సబ్‌స్టేషన్లలో అదనంగా ఏర్పాటు చేసిన 5 ఎంవీఏ సామర్థ్యం గల పవర్ ట్రాన్స్‌ఫార్మర్లను సోమవారం ఎస్ఈ/ఆపరేషన్, కరీంనగర్ ఎ.విజయేందర్ రెడ్డి విజయవంతంగా ఛార్జింగ్ చేసి విద్యుత్ సరఫరాకు అందుబాటులోకి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా ఎస్ఈ మాట్లాడుతూ అదనపు ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటుతో సబ్‌స్టేషన్ల విద్యుత్ సరఫరా సామర్థ్యం పెరగడంతో పాటు, ప్రస్తుతం ఉన్న పవర్ ట్రాన్స్‌ఫార్మర్లపై లోడ్ భారం తగ్గుతుందన్నారు.తద్వారా పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌ను సమర్థవంతంగా ఎదుర్కొంటూ, ఓవర్‌లోడ్ సమస్యలను నివారించడానికి,పరిసర గ్రామాల వినియోగదారులకు మెరుగైన,నాణ్యమైన, నమ్మకమైన విద్యుత్ సరఫరా అందించడానికి వీలవుతుందని అన్నారు.వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సేవలు అందించడమే లక్ష్యంగా, పెరుగుతున్న విద్యుత్ అవసరాలకు అనుగుణంగా విద్యుత్ మౌలిక సదుపాయాల అభివృద్ధి, పంపిణీ వ్యవస్థ ఆధునీకరణకు టీజీఎన్‌పీడీసీఎల్ నిరంతరం కృషి చేస్తోందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో డీఈ ఆపరేషన్ హుజూరాబాద్ ఎస్.లక్ష్మారెడ్డి,డీఈ కన్‌స్ట్రక్షన్ శ్రీ చంద్ర మౌళి, ఏడీఈ జమ్మికుంట సి హెచ్.రాజేందర్ , ఏఈ తనుగుల,విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## వీసీ డా. రాజిరెడ్డి ప్రోత్సాహంతో డ్రైఫ్లవర్స్‌తో సీఎం చిత్రపటం

**- కొండంగల్ రైతుమేళాలో ప్రత్యేక ప్రదర్శన**

**- రామగిరి ఉద్యాన పాలిటెక్నిక్ విద్యార్థుల అద్భుత సృజనాత్మకత**

**రామగిరి, నవంబర్ 09, (జనంసాక్షి) :**
కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ డి. రాజిరెడ్డి ప్రత్యేక ప్రోత్సాహం, మార్గదర్శకత్వంలో ఉద్యాన పాలిటెక్నిక్ విద్యార్థులు అద్భుత సృజనాత్మకతను చాటుకున్నారు. వీసీ చొరవతో, కొండంగల్‌లో ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న 'రైతు మేళా'లో విద్యార్థుల ప్రతిభను నలుగురికీ తెలియజేసేలా ఒక ప్రత్యేక స్టాల్‌ను ఏర్పాటు చేశారు. ఈ స్టాల్‌లో విద్యార్థులు పర్యావరణ హితమైన డ్రైఫ్లవర్స్‌తో (ఎండిన పూలు, ఆకులు) అద్భుతంగా రూపొందించిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటాన్ని ప్రదర్శనకు ఉంచారు.

**పర్యావరణ హితంగా కళాకృతి రూపకల్పన:**
రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని పెద్దపల్లి జిల్లా సెంటినరీ కాలనీలోని రామగిరి ఉద్యాన పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు ఈ వినూత్న కళాకృతికి ప్రాణం పోశారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ ప్రణీత్ కుమార్ ప్రోత్సాహంతో రసాయన రంగులు, ప్లాస్టిక్ వంటివి ఏమాత్రం వాడకుండా, పూర్తిగా సహజసిద్ధమైన వనరులతో ముఖ్యమంత్రి పోర్ట్రెయిట్‌ను తీర్చిదిద్ది తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఉద్యానవన ఉత్పత్తులను కేవలం వ్యర్థాలుగా చూడకుండా ఇలాంటి అద్భుత కళాకృతులుగా మలచడం, వాటిని రైతు మేళా వేదికగా రైతులు, ప్రజల ముందుకు తీసుకురావడం పట్ల వీసీ డాక్టర్ రాజిరెడ్డి తో పాటు విశ్వవిద్యాలయ అధికారులు, మేళాకు వచ్చిన సందర్శకులు రామగిరి కళాశాల విద్యార్థులను, ఉపాధ్యాయులను విశేషంగా అభినందిస్తున్నారు.

## బోయినిపల్లిలో ఘనంగా సీఎం రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు

**తడగొండ సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు**

**బోయినిపల్లి నవంబర్ 09 (జనంసాక్షి)**



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను బోయినిపల్లి మండల కేంద్రంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించాయి. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొమ్మనబోయిన సువీన్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ముందుగా స్థానిక చౌరస్తాలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని భారీ కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. నాయకులు, కార్యకర్తలు పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు.అనంతరం మండలంలోని తడగొండ గ్రామంలో ఉన్న శ్రీ సద్గురు సాయిబాబా ఆలయంలో ముఖ్యమంత్రి పేరిట ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ప్రార్థించినట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు.ఈ సందర్భంగా సువీన్ యాదవ్ మాట్లాడుతూ..ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ గ్రామాల పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన కాంగ్రెస్ సభ్యులు పాల్గొన్నారు.
రైతు సోదర ఒక్కసారి ఆలోచించు..

## నీటి లభ్యతకు అనుగుణంగా ఆరుతడి పంటలు సాగు చేయండి

**ఏఓ పున్నం చందర్ రెడ్డి..**

**చిగురుమామిడి నవంబర్ 09 (జనంసాక్షి):**
కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం లో ఎల్నినో పరిస్థితులు,నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని రైతులు వరి బదులుగా ఆరుతడి పంటల వైపు మొగ్గు చూపాలని మండల వ్యవసాయ అధికారి పున్నం చందర్ రెడ్డి సూచించారు.



**ప్రత్యామ్నాయ పంటలు..** ఒక ఎకరం వరికి సరిపడా నీటితో సుమారు మూడు ఎకరాల్లో మొక్కజొన్న, వేరుశనగ, పొద్దుతిరుగుడు,పప్పుధాన్యాలు, కూరగాయలు సాగు చేసుకోవచ్చు
**లాభాలు..** ఆరుతడి పంటల వల్ల తక్కువ పెట్టుబడి,తక్కువ విద్యుత్ వినియోగంతో పాటు పంట త్వరగా చేతికి వచ్చి ఆర్థిక నష్టాలను నివారించవచ్చు.
**విత్తనాల లభ్యత.** పంట మార్పిడిలో భాగంగా వ్యవసాయ శాఖ ద్వారా పొద్దుతిరుగుడు విత్తనాలు అందుబాటులో ఉన్నాయని,ఆసక్తి గల రైతులు తమ ఏఈఓలను (ఏఈఓ) సంప్రదించి పేర్లు నమోదు చేసుకోవాలని ఆయన కోరారు.

# దీపావళి వేడుకల్లో అర్బన్ ఎమ్మెల్యే..

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 9 జనంసాక్షి:**

ఈ దీపావళి నగర ప్రజలందరి జీవితాల్లో వెలుగులు నింపాలని భగవంతుడిని కోరుకున్నట్లు అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు. దీపావళి పండుగను పురస్కరించుకొని నగరంలోని కిసాన్ ఫ్యాషన్ మాల్ లో ఘనంగా లక్ష్మీ పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... నరకాసురుడిని వధించి విజయం సాధించిన రోజుగా పండగను నిర్వహిస్తామన్నారు. హిందూ సంప్రదాయంలో దీపావళికి ప్రత్యేక స్థానం ఉందన్నారు.భారతీయ సంస్కృతిలో ప్రతి పండుగకు ఒక పరమార్థం, ఒక సందేశం ఉంటుందన్నారు. అలాంటి గొప్ప ఆధ్యాత్మిక, సాంస్కృతిక పండుగ దీపావళి అని చెప్పారు. దీపావళి మనకు నేర్పేది ఒక్కటేనని.. ఎన్ని చీకట్లు ఎదురైనా ఒక చిన్న దీపం వెలుగును పంచగలదన్నారు. అదేవిధంగా సమాజంలో ఎన్ని సమస్యలు ఉన్నా ఒక మంచి ఆలోచన, ఒక మంచి వ్యక్తి సమాజంలో మార్పు తీసుకురాగలరన్నారు.శ్రీరాముడి ఆదర్శ పాలన, శ్రీకృష్ణుడి ధర్మరక్షణ, లక్ష్మీదేవి అనుగ్రహం అందరికీ స్ఫూర్తిగా నిలవాలన్నారు. ప్రతి ఇంట్లో ఆనందం, ప్రతి కుటుంబంలో ఐశ్వర్యం, ప్రతి మనసులో సంతోషం వెల్లివిరియాలన్నారు.మన దేశ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే తెలిపారు.





# ప్రజావాణిలో పంచాయతీ కార్యదర్శిపై ఫిర్యాదు

### పలు సర్వే నంబర్ భూమిలో షెడ్డు/కాంపౌండ్ నిర్మాణానికి నిబంధనలు పాటించారా?

### పూర్తి సమగ్ర విచారణకు డిమాండ్: బి.ఆర్.ఎస్ సీనియర్ నాయకుడు అందే మహేందర్ రెడ్డి డిమాండ్

**భిక్కనూరు నవంబర్ 09 (జనంసాక్షి):**

భిక్కనూరు మండల కేంద్రంలో గ్రామపంచాయతీ పరిధిలో గల సర్వే నంబర్ 1024,1017,1173 సర్వేనెంబర్ సంబంధించిన భూమి వ్యవహారం కోర్టు కేసుల పరిధిలో ఉన్నప్పటికీ. ఉన్నతాధికారుల ఆదేశాలను పరిగణలోకి తీసుకున్నారా అనే అంశాలపై సమగ్ర పూర్తివిచారణ జరిపించాలని బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు అందే మహేందర్ రెడ్డి సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో గ్రామపంచాయతీ కార్యదర్శి మహేష్ గౌడ్ పై ఫిర్యాదు చేశారు.అనంతరం అందే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ సంబంధిత భూముల విషయంలో న్యాయస్థానంలో కేసులు కొనసాగుతున్న నేపథ్యంలో కోర్టు ఉత్తర్వులను పరిగణనలోనికి తీసుకోకుండా ఎలాంటి నిర్ణయాలు తీసుకున్నారని స్పష్టమైన వివరణ ఇవ్వాలని ఆయన కోరారు. పంచాయతీ చట్టం ప్రకారం అవసరమైన అనుమతులు, లైసెన్సులు లేకుండా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా వ్యవహరించినట్లు తేలితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఈసందర్భంగా డిమాండ్ చేశారు.



# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

### జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ను కోరిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్

**జగిత్యాల బ్యూరో నవంబర్9(జనం సాక్షి)**

జగిత్యాల సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ గారిని వారి ఛాంబర్‌లో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ గారు సోమవారంమర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వానాకాలం వరి పంట కోత దశకు చేరుకుందని, జగిత్యాల నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో ఇప్పటికే వరి కోతలు ప్రారంభమయ్యాయని తెలిపారు. రైతులు పండించిన ధాన్యాన్ని విక్రయించే క్రమంలో మధ్యవర్తులను ఆశ్రయించి మోసపోకుండా ఉండేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసే ధాన్యం కొనుగోలు కేంద్రాలను త్వరితగతిన ప్రారంభించాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు.దీనిపై స్పందించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ గారు జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారులు, సంబంధిత అధికారులతో మాట్లాడి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# పీసీసీ అధికార ప్రతినిధిగా సిరాజ్ హుస్సేన్ నియామకఉత్తర్వులు జారీ

### ◆20 ఏళ్ల పార్టీ సేవలకు గుర్తింపు
### ◆సీఎం రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు, ఎమ్మెల్యేలకు, పార్టీ నాయకత్వానికి సిరాజ్ హుస్సేన్ కృతజ్ఞతలు

**కరీంనగర్ బ్యూరో, నవంబర్ 09 (జనంసాక్షి) :**

కాంగ్రెస్ పార్టీ కోసం రెండు దశాబ్దాలుగా అంకితభావంతో పనిచేస్తున్న కరీంనగర్‌కు చెందిన సీనియర్ నాయకుడు ఎస్. కె. సిరాజ్ హుస్సేన్‌కు టీపీసీసీ అధికార ప్రతినిధిగా కీలక బాధ్యతలు అప్పగించారు. పీసీసీ మీడియా అండ్ పబ్లిసిటీ విభాగం చైర్మన్, ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి ఈ మేరకు నియామక ఉత్తర్వులు జారీ చేశారు. పార్టీ పట్ల ఆయన చూపిన నిబద్ధత, క్షేత్రస్థాయిలో అందించిన సేవలను గుర్తిస్తూ ఈ అవకాశం కల్పించడం పట్ల కాంగ్రెస్ శ్రేణుల్లో హర్షం వ్యక్తమవుతోంది. గత 20 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్న సిరాజ్ హుస్సేన్ విద్యార్థి దశ నుంచే పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ వచ్చారు. కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ యువజన కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర కార్యదర్శిగా, జిల్లా వక్ఫ్ బోర్డు సభ్యుడిగా, మహదేవ్‌పూర్ మండల మైనారిటీ సెల్ అధ్యక్షుడిగా వివిధ బాధ్యతలు నిర్వహించారు. ప్రస్తుతం భూపాలపల్లి నియోజకవర్గ టీపీసీసీ కోఆర్డినేటర్‌గా కొనసాగుతున్నారు.

కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన అనేక ధర్నాలు, రాస్తారోకోలు, ర్యాలీలు, ప్రజా ఉద్యమాల్లో ప్రత్యక్షంగా పాల్గొన్నారు. రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రలో ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ తదితర నాయకులతో కలిసి తెలంగాణ వ్యాప్తంగా పాల్గొన్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కరీంనగర్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థికి చీఫ్ ఎలక్షన్ ఏజెంట్‌గా వ్యవహరించారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో పార్టీ అభ్యర్థి విజయానికి కృషి చేశారు. గుల్బర్గా లోక్‌సభ ఎన్నికల్లో ఏఐసీసీ మైనారిటీ విభాగం పరిశీలకుడిగా, 2026 పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో చుంచురా నియోజకవర్గ పరిశీలకుడిగా బాధ్యతలు నిర్వహించారు. భూపాలపల్లి నియోజకవర్గంలో ఎస్ఐఆర్ మాస్టర్ ట్రైనర్‌గా సేవలందించారు.

ప్రజాసేవలోనూ ముందంజ

రాజకీయాలతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ సిరాజ్ హుస్సేన్ తనదైన ముద్ర వేశారు. పేదలకు రేషన్ కార్డులు, వృద్ధాప్య, వితంతు, దివ్యాంగుల పింఛన్లు, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు అందేలా కృషి చేశారు. కరోనా కష్టకాలంలో పేదలకు ఆహార పొట్లాలు, కూరగాయలు, మాస్కులు, శానిటైజర్లు పంపిణీ చేశారు. సోనియాగాంధీ, రాహుల్ గాంధీ జన్మదిన వేడుకల సందర్భంగా ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించారు. జిల్లా మైనారిటీ ఉద్యోగుల సంఘానికి సలహాదారుగా వ్యవహరించారు. జర్నలిజం రంగంలోనూ ఆయనకు అనుభవం ఉంది. మహదేవ్‌పూర్ మండలంలో సాక్షి తెలుగు దినపత్రిక విలేకరిగా, మంథని నియోజకవర్గంలో చురకలు పత్రికలో, మానకొండూరు నియోజకవర్గంలో మున్సిఫ్ ఉర్దూ దినపత్రిక కరస్పాండెంట్‌గా పనిచేశారు.

పార్టీ ఇచ్చిన అవకాశాన్ని బాధ్యతగా నిర్వర్తిస్తా..

పార్టీ పెద్దల నమ్మకాన్ని నిలబెడతా..

పిసిసి అధికార ప్రతినిధి సిరాజ్ హుస్సేన్

పీసీసీ అధికార ప్రతినిధిగా తనకు అవకాశం కల్పించడం పట్ల సిరాజ్ హుస్సేన్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... “గత 20 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను నమ్ముకొని, పార్టీ బలోపేతం కోసం శక్తివంచన లేకుండా పనిచేస్తున్నాను. పదవులు ఆశించి కాకుండా పార్టీ కార్యకర్తగా ప్రజల మధ్య ఉంటూ పార్టీ అప్పగించిన ప్రతి బాధ్యతను చిత్తశుద్ధితో నిర్వర్తించాను. నా సేవలను గుర్తించి పీసీసీ అధికార ప్రతినిధిగా అవకాశం కల్పించడం ఎంతో ఆనందంగా ఉంది. ఇది నాకు లభించిన గౌరవంగా మాత్రమే కాకుండా మరింత బాధ్యతగా భావిస్తున్నాను. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్తాను. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు చేసే అసత్య ప్రచారాలను వాస్తవాలతో తిప్పికొడుతూ, ప్రభుత్వ విజయాలను ప్రజలకు వివరిస్తాను. పార్టీ విధానాలు, అధిష్ఠానం నిర్ణయాలు, ప్రజా సమస్యలను సమర్థవంతంగా మీడియా ద్వారా ప్రజల ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తాను. ముఖ్యంగా కరీంనగర్ జిల్లా ప్రజల గొంతుకగా, పార్టీకి, ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తాను. పార్టీ నాయకత్వం నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ మరింత అంకితభావంతో పనిచేస్తాను” అని తెలిపారు. తన నియామకానికి సహకరించిన ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, పీసీసీ మీడియా అండ్ పబ్లిసిటీ విభాగం చైర్మన్, ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, కరీంనగర్ డీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణతో పాటు సహకరించిన నేతలందరికీ ఆయన ప్రత్యేకంగా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. కరీంనగర్ జిల్లా నుంచి రాష్ట్రస్థాయి పార్టీ బాధ్యతల్లో అవకాశం కల్పించిన నాయకత్వానికి రుణపడి ఉంటానని, భవిష్యత్తులోనూ పార్టీ అభివృద్ధి, ప్రజా సేవే లక్ష్యంగా ముందుకు సాగుతానని సిరాజ్ హుస్సేన్ పేర్కొన్నారు.



# జై భీమ్ చౌరస్తాలో గౌతమ బుద్ధుని ఏకశిలా విగ్రహ ప్రతిష్ఠ

## శాంతి, సమానత్వం, మానవత్వమే బుద్ధుని బోధనలు

## విగ్రహాన్ని ఆవిష్కరించిన సర్పంచ్ పద్మ నర్సా గౌడ్, మాల ఐక్యవేదిక ప్రముఖులు




**గంభీరావుపేట, నవంబర్ 9, జనంసాక్షి:** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని దోసలగూడెం జై భీమ్ చౌరస్తాలో మాలల ఐక్యవేదిక ఆధ్వర్యంలో గౌతమ బుద్ధుని ఏకశిలా విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ మల్లుగారి పద్మ నర్సా గౌడ్, ఎన్నారై కాడరి రాజశేఖర్, మాలల ఐక్యవేదిక జిల్లా నాయకులు జక్కుల యాదగిరి, బోరుక గోపాల్, బండ రమేష్, ఉత్తం విజయ్ కుమార్, చంద్రశేఖర్ రాజు హాజరై విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ విగ్రహ ప్రతిష్ఠకు దోసల విజయ్ దాతగా వ్యవహరించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. గౌతమ బుద్ధుడు ప్రపంచానికి అందించిన శాంతి, సమానత్వం, సోదరభావం, మానవత్వం వంటి గొప్ప సందేశాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని పిలుపునిచ్చారు. బుద్ధుని బోధనలు నేటి సమాజానికి ఎంతో అవసరమని, ఆయన ఆశయాలను భావితరాలకు అందించాలనే సంకల్పంతో విగ్రహాన్ని ప్రతిష్ఠించినట్లు పేర్కొన్నారు.కార్యక్రమానికి నేతృత్వం వహించిన మాలల ఐక్యవేదిక నాయకులు రెడ్డిమల్ల రాజనర్సు, ఉపేందర్, బాలయ్య, శివకుమార్, రాజ్‌వీర్ తదితరులు అతిథులను, విగ్రహ దాత దోసల విజయ్‌ను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాలల ఐక్యవేదిక నాయకులు, సంఘ సభ్యులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు.. వృద్ధులకు అన్నదానం

## కేక్ కట్ చేసి సంబరాలు.. అనాథ వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం



**గంభీరావుపేట, నవంబర్ 9, జనంసాక్షి:** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నిమ్మల తిరుపతి గౌడ్ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, టపాసులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం అనాథ వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం కావాలని, సీఎం నాయకత్వంలో పార్టీ ప్రజలకు మరిన్ని సేవా కార్యక్రమాలు అందించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నిమ్మల తిరుపతి గౌడ్, ఉపాధ్యక్షుడు జోగు సురేష్, మండల ప్రధాన కార్యదర్శి బంగల రాజు గౌడ్, పట్టణ అధ్యక్షుడు నల్ల రాజ్ కుమార్, మైనార్టీ నాయకులు, వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హామీలపై మాట్లాడండి, వ్యక్తిగత విమర్శలు మానుకోండి

## కేటీఆర్ పై వ్యక్తిగత వ్యాఖ్యలు తగదు

## సీఎం రేవంత్ రెడ్డి కి బీఆర్ఎస్వీ రాష్ట్ర నేత కంచర్ల రవి గౌడ్ హితవు



**సిరిసిల్ల టౌన్ నవంబర్ 9(జనంసాక్షి)** బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యక్తిగత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ అన్నారు. ముఖ్యమంత్రి హోదాలో ఉన్న వ్యక్తి రాజకీయ విమర్శలకు రాజకీయంగానే సమాధానం చెప్పాలి తప్ప, వ్యక్తిగత విమర్శలకు దిగడం తగదని హితవు పలికారు.ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై సమాధానం చెప్పాల్సిన ముఖ్యమంత్రి, కేటీఆర్‌పై వ్యక్తిగత విమర్శలు చేయడం ఏమిటని ప్రశ్నించారు. ఒక నాయకుడి మరణాన్ని కోరుకునే విధంగా వ్యాఖ్యలు చేయడం ముఖ్యమంత్రి స్థాయికి తగదని పేర్కొన్నారు. కేటీఆర్ అంటే ఒక పేరు మాత్రమే కాదని, వేలాది మంది కార్యకర్తలకు కొండంత అండగా నిలిచే నాయకుడని రవి గౌడ్ అన్నారు. కార్యకర్తలను తన కుటుంబ సభ్యులుగా భావిస్తూ, వారి కష్టసుఖాల్లో తోడుగా ఉంటారని తెలిపారు. ఏ కార్యకర్తకు ఆపద వచ్చినా, ఏ కుటుంబానికి కష్టం వచ్చినా వెంటనే స్పందించి అండగా నిలవడం కేటీఆర్ నాయకత్వానికి నిదర్శనమన్నారు. అదే మా కేటీఆర్ ప్రత్యేకత.. దటీజ్ కేటీఆర్ అని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన కేటీఆర్, రాష్ట్ర అభివృద్ధిలోనూ తనదైన ముద్ర వేశారని అన్నారు. ఐటీ రంగం, పరిశ్రమలు, పట్టణాభివృద్ధి వంటి అనేక రంగాల్లో ఆయన చేసిన కృషిని ప్రజలు గుర్తుంచుకుంటారని పేర్కొన్నారు.కేటీఆర్ గడ్డం గురించి ముఖ్యమంత్రి మాట్లాడటం చూస్తుంటే ప్రజా సమస్యలపై చర్చించాల్సిన ముఖ్యమంత్రి వ్యక్తిగత విమర్శలకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు స్పష్టమవుతోందని విమర్శించారు. వ్యక్తిగత రూపురేఖలపై వ్యాఖ్యలు చేయడం ద్వారా ప్రజల దృష్టిని అసలు సమస్యల నుంచి మళ్లించలేరని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేటీఆర్‌పై వ్యక్తిగత విమర్శలు చేయడం మానుకొని, ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై సమాధానం చెప్పాలని రవి గౌడ్ డిమాండ్ చేశారు. కేటీఆర్‌ను విమర్శించినంత మాత్రాన ఆయన పట్ల కార్యకర్తలకు ఉన్న అభిమానం తగ్గదని స్పష్టం చేశారు. వ్యక్తిగత దూషణలు పక్కనపెట్టి అభివృద్ధిపై దృష్టి పెట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మట్టి శ్రీనివాస్. ఆరెల్లి వినయ్. బల్యాల ప్రవీణ్.. సదుల శేఖర్. లింగంపల్లి అబ్బి. వినయ్. య్యుశాంత్, రిష్విత్, నవనీత్, హర్షిత్, అక్షయ్,సిద్దు, అరవింద్, వివేక్. తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహం వద్ద క్లీన్ అండ్ గ్రీన్ గా ఉంచాలి

## ○రెండో ఆదివారం కూడా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు

## ○ప్రజామిత్ర రాష్ట్ర అధ్యక్షులు కొరివి వేణుగోపాల్



**కరీంనగర్ బ్యూరో, నవంబర్ 08 (జనంసాక్షి) :** కరీంనగర్ పట్టణంలోని కోర్టు వద్ద గల అంబేద్కర్ విగ్రహం వద్ద క్లీన్ అండ్ గ్రీన్ గా ఉంచాలని ప్రజామిత్ర ప్రోగ్రెసివ్ డెమొక్రటిక్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షుడు కొరివి వేణుగోపాల్ అన్నారు. నవంబర్ 1 ఆదివారం మొదలుపెట్టిన అంబేద్కర్ విగ్రహానికి ప్రతి ఆదివారం ఉదయం పది గంటలకు పూలమాలలు వేయాలని పిలుపునిచ్చిన విషయం అందరికీ తెలిసిందే. అందులో భాగంగా నవంబర్ రెండవ ఆదివారం రోజున ఉదయం 10 గంటలకు అంబేద్కర్ అభిమానులు కొరివి వేణుగోపాల్ ఆధ్వర్యంలో పూలమాలలు వేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అంబేద్కర్ కూడలిలో వ్యాపార, వాణిజ్య, ప్రభుత్వ ప్రకటనలు, జాతీయ పార్టీలు, ప్రాంతీయ పార్టీల నాయకుల ప్రకటనల, ప్రచార ఫ్లెక్సీలను కట్టవద్దని ఆయన కోరారు. ఎందుకంటే వాటి మూలంగా అంబేద్కర్ విగ్రహం కనబడుట లేదు. అలాగే ఆయన ప్రాముఖ్యత, పవిత్రత దెబ్బతింటుందన్నారు. అలాగే అంబేద్కర్ కూడల్లో పూల మొక్కలు, పచ్చని గ్రీనరీని పెంచాలని కరీంనగర్ మున్సిపల్ కమిషనర్ ను కోరారు. ఇక ముందు ఎవరు కూడా అక్కడ ఫ్లెక్సీలు పెట్టకుండా కరీంనగర్ పోలీస్ కమిషనర్ తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గజ్జల ఆనందరావు, చిగిరి శ్రీధర్, మండిగ మాణిక్యరావు, ఎడ్ల రాంకుమార్, గాదం రవీందర్, తాళ్ల వెంకటేష్, మాడేపు నరసయ్య, కొంపెల్లి రవీందర్, లింగంపల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# రాగినేడులో కోలేటి కుటుంబం ప్రత్యేక పూజలు..

**గోదావరిఖని, జనంసాక్షి :** దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని పెద్దపల్లి జిల్లాలోని రాగినేడు గ్రామంలోని శ్రీ స్వయంభు నాగలింగేశ్వర స్వామి దేవాలయంలో దీపావళి పండుగ జరుపుకున్న మరునాడు కేదారేశ్వర వ్రతాలతో పాటు, కార్తీక మాసం మొదటి సోమవారం సందర్భంగా దేవాలయంలో ఉదయం నుండి సాయంకాలం వరకు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. దీపాలను వెలిగించారు.శ్రీ స్వయంభు నాగలింగేశ్వర స్వామి దేవాలయ నిర్మాణ కర్త, తెలంగాణ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కోలేటి దామోదర్ కుటుంబ సభ్యులతో కలిసి చెట్టు కింద శివయ్యను దర్శించుకున్నారు.ఈ సందర్భంగా దేవాలయంలోని స్వామివారికి అభిషేకాల తో పాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కోలేటి శ్రీనివాస్, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# పేదల సొంతింటి కల సాకారం.. లబ్ధిదారులతో సంబరాలు

**ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో కలిసి సంబరాలు జరుపుకున్న కాంగ్రెస్ నాయకులు , సర్పంచ్ పాలకవర్గ**



**ముస్తాబాద్ నవంబర్ 09 (జనం సాక్షి)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన పేద కుటుంబాలకు సొంతింటి కల నెరవేరుతుండటంతో ముస్తాబాద్ మండల కాంగ్రెస్ నాయకులు మరియు సర్పంచ్ ఉపాలకవర్గ సభ్యులు లబ్ధిదారులతో కలిసి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు , సర్పంచ్ మాట్లాడుతూ, పేద ప్రజల సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా లబ్ధి పొందుతున్న కుటుంబాల్లో ఆనందం వెల్లివిరుస్తోందని, పేదల ముఖాల్లో చిరునవ్వులు చూడటమే ప్రజా ప్రభుత్వ విజయమని నాయకులు అన్నారు.ఈ కార్యక్రమంలో ముస్తాబాద్ మండల కాంగ్రెస్ నాయకులు,ముస్తాబాద్ సర్పంచ్ ,పాలక వర్గ సభ్యులు అధికారులు కార్యకర్తలు, ఇంద్రమ్మ కమిటీ మెంబర్లు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదులపై సత్వర స్పందన..

## గ్రీవెన్స్ డేలో ఫిర్యాదులు స్వీకరించిన సీపీ..

**గోదావరిఖని, జనంసాక్షి :**

ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని, చట్ట పరిధిలో సత్వర పరిష్కారం అందించడమే లక్ష్యం గా ప్రతి సోమవారం గ్రీవెన్స్ డే నిర్వహిస్తున్నట్లు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు.గ్రీవెన్స్ డే సందర్భంగా పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యలను సీపీ స్వయంగా విని, సంబంధిత అధికారులతో మాట్లాడారు.ప్రతి ఫిర్యాదుపై సమగ్రంగా విచారణ జరిపి,అర్హులైన బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.పోలీస్ స్టేషన్లకు వచ్చే ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, వారి ఫిర్యాదులపై నిర్లక్ష్యం చేయకుండా సత్వరం స్పందించాలని సూచించారు. ఫిర్యాదుల పరిష్కారంలో బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ, ప్రజల్లో పోలీస్ వ్యవస్థపై నమ్మకం, విశ్వాసం పెంపొందించేలా విధులు నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ (అడ్మినిస్ట్రేషన్) కె.శ్రీనివాస్ పాల్గొన్నారు.



## అలకాపురి నాగుల ఎల్లమ్మ దేవాలయంలో మంగళవారం నుండి కార్తీకమాస ఉత్సవాలు

**కరీంనగర్, క్రైమ్ నవంబర్ 09 ( జనంసాక్షి ) :**

కరీంనగర్ లోని అలకాపురి కాలనీలో శ్రీ నాగుల ఎల్లమ్మ దేవాలయంలో పవిత్ర కార్తీక మాసాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తు న్నట్లు ఆలయ నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. (మంగళవారం, 10-11-2026) నుండి ప్రారంభమై 08-12-2026 (మంగళవారం) వరకు నెల రోజుల పాటు ఈ ఉత్సవాలు వైభవంగా జరగనున్నాయి.కార్తీక దామోదర ప్రీత్యర్థం ఆలయంలో ప్రతినిత్యం నిర్వహించే ప్రత్యేక కార్యక్రమాల వివరాలు:

ఉదయం: పరమశివునికి శ్రీ రుద్రాభిషేకం మరియు పూజలు.

సాయంత్రం 06:00 గంటలకు:

విశేష కార్తీక దీపోత్సవం (ఆకాశదీపం) సమర్పణ.

**ప్రతిరోజూ సాయంత్రం:**

భక్తుల ఆధ్యాత్మిక వికాసం కోసం కార్తీక మాస పురాణ ప్రవచనం.కావున లక్ష్మీపురమైన కరీంనగర్ మరియు అలకాపురి కాలనీ పరిసర ప్రాంత భక్తులందరూ ఈ పూజా కార్యక్రమాలలో విశేష సంఖ్యలో పాల్గొని, నిత్య దీపోత్సవాన్ని తిలకించి కార్తీక దామోదరుని మరియు నాగుల ఎల్లమ్మ తల్లి కృపాకటాక్షాలు, ఆశీస్సులు పొందాలని ఆలయ కమిటీ కోరింది.

# ప్రతిభకు పట్టాభిషేకం

- గోల్ పెట్టుకున్నాడు.. గోల్డ్ మెడల్ కొట్టాడు..
- ఎంటెక్ లో విజేతగా రవితేజ..
- సింగరేణి గని కార్మికుడి కుమారుడి గోల్డ్ మెడల్..

**గోదావరిఖని, జనంసాక్షి:**



చిన్నప్పటి నుంచి సైంటిస్ట్ కావాలనే కల..లక్ష్యం ఎందరికో ఉంటుంది. గమ్యం దూరమని తెలుసు.. ప్రయాణం భారమనీ తెలుసు.. కానీ, ఈ ప్రయాణంలో ఒత్తిడితో అడుగడుగునా పేచీ ఉంటుంది.. సబ్జెక్టుపై పట్టు సాధించినా.. ఒత్తిడితో అంత దూరమెందుకులే అనుకునే వాళ్లే ఎక్కువ మంది ఉంటారు. కానీ, గోదావరిఖనికి చెందిన సింగరేణి కార్మికుడి కొడుకు ఇంజపురి రవితేజ అలా కాదు.. తన ప్రతిభతో అసాధారణ విజయం సాధించి కోల్బెల్టు యువతకు ఆదర్శంగా నిలిచాడు. రవితేజ చిన్నప్పటి నుంచి తన ప్రతిభను నమ్ముకున్నాడు. సిలబస్ మీద ధ్యాస, జీవితం మీద ప్రేమ, అన్నింటికి మించి తల్లిదండ్రులు పడుతున్న కష్టానికి మరిచి పోలేని బహుమతి ఇవ్వాలనుకున్నాడు. ఇక అంతే వెనక్కి తిరిగి చూడలేదు. ఎంతో కష్టమనుకున్న ఉన్నత ఇంజనీరింగ్ విద్యపైనే గురి పెట్టాడు. కష్టపడి చదివి ప్రతికూలత లను జయించాడు. ఎంటెక్ సీఎస్ఈలో విజేతగా నిలిచాడు. గోల్డ్ మెడల్ సాధించి తల్లిదండ్రులకు గొప్ప బహుమతిని అందించాడు. ఆత్మవిశ్వాసం, పట్టుదలను నమ్ముకుని ఇష్టపడి చదివితే విజయం మన గుమ్మం వెతుక్కుంటూ వస్తుందని నిరూపించాడు. గోదావరిఖని గాంధీనగర్ లో నివాసముండే సింగరేణి కార్మికుడు ఇం జపురి నర్సయ్య, విజయలక్ష్మీ దంపతులకు ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. ఈ ముగ్గురూ చదువులో చిచ్చరపిడుగులే. క్రమశిక్షణతో పెరిగిన వీరిలో పెద్ద కుమారుడు రవితేజ ఇక్కడే సెయింట్ పాల్ స్కూల్లో పదో తరగతి చదివాడు. చిన్నప్పటి నుంచి పుస్తకాలు చదవడం, ఏదో సాధించాలన్న తపనతో ఉండటం చూసిన తల్లిదండ్రులు ఇంటర్ విద్య కోసం కరీంనగర్ ఎస్ఆర్ కాలేజీలో చేర్పించారు. ఆ తర్వాత బీటెక్ కరీంనగర్ వాగేశ్వరి కళాశాలలో పూర్తి చేసి హైదరాబాద్లోని ఓ కంపెనీలో సాఫ్ట్ వేర్ డెవలపర్ గా ఉద్యోగం సంపాదించాడు. కానీ, రవితేజకు ఎక్కడో వెలితి ఉన్నట్టుగా గుర్తించాడు. తన గోల్ ఒక్కటే... ఎంటెక్ లో గోల్డ్ మెడల్ సాధించాలన్నదే. ఇక అంతే మళ్లీ వాగేశ్వరి కాలేజీలో ఎంటెక్ సీఎస్ఈలో చేరాడు. చివరకు లక్ష్యం సాధించి గోల్డ్ మెడల్ ను ముద్దాడాడు. కళాశాలలో జరిగిన గ్రాడ్యుయేషన్ డే వేడుకలో యూనివర్సిటీ ప్రముఖుల చేతుల మీదుగా గోల్డ్ మెడల్ అందుకున్న రవితేజ తన తల్లిదండ్రులకు బహుమానంగా అందించాడు. మనకంటూ ఒక లక్ష్యం ఉంటే విజయం వెతుక్కుంటూ వస్తుందని నిరూపించిన రవితేజను తల్లిదండ్రులతో పాటు బంధు మిత్రులు, స్థానికులు ప్రత్యేకంగా అభినందించారు.

## పెండింగ్ పారిశ్రామిక వివాదాల పరిష్కారంపై

# జీఎం కాన్ఫరెన్స్ హాల్లో సమీక్షా..



**గోదావరిఖని, జనంసాక్షి :**

సింగరేణి యాజమమాన్యం ఆదేశాల మేరకు ప్రత్యేక పారిశ్రామిక వివాదాల పరిష్కార కార్యక్రమములో భాగముగా (స్పెషల్ కంపేర్ ఫర్ డిస్పోసల్ ఆఫ్ ఇండస్ట్రియల్ డిస్ప్యూట్స్ బిఫోర్ సిజిఐటి)ఆర్జీ-1 జీఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో ఆర్జీ-1, ఆర్జీ-2 మరియు ఆర్జీ-3, ఏపీ ఏరియాలకు చెందిన పెండింగ్ కేసులపై సమీక్షా సమావేశం కమిటీ కన్వీనర్ అండ్ హెచ్.ఓ.డి (లా), అప్రిన్ సుల్తానా, ఏరియా పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి, ఏరియా ఫైనాన్స్ అధికారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ నెల 16వ తేదీ నుండి 27వ తేదీ వరకు హైదరాబాద్లోని సి జి ఐ టి-కం-లేబర్ కోర్టు ఆధ్వర్యంలో నిర్వహించనున్న ప్రత్యేక కార్యక్రమంలో భాగముగా ఈరోజు కమిటి సమావేశం నిర్వహించి ఆర్జీ-1, ఆర్జీ-2, ఆర్జీ-3 అండ్ ఏపీ ఏరియాలకు చెందిన సి జి ఐ టి పెండింగ్ కేస్ ను సమీక్ష చేయడం జరిగినది. ఈ సమావేశంలో కమిటీ కన్వీనర్ మరియు హెచ్.ఓ.డి (లా), అప్రిన్ సుల్తానా, ఆర్జీ. రీజియన్, ఆర్జీ. 1 ఏరియా పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి, ఆర్జీ.1 డిప్యూటి పర్సనల్ మేనేజర్ నాగుల వేణు, ఆర్జీ. 2 డివై పియం సునీల్, ఆర్జీ.2 డిజియం ఫైనాన్స్ రాంచందర్, ఆర్జీ.3, ఏపీ సీనియర్ పర్సనల్ ఆఫీసర్లు రాజేశం, రవి చంద్ర తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్రూమ్ కుటుంబాలతో దీపావళి సంబరాలు జరుపుకున్న ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

**గోదావరిఖని, జనంసాక్షి:**



రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు, పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ గోదావరిఖని జంగాలపల్లిలోని డబుల్ బెడ్రూమ్ ఇళ్లలో నివాసం ఉంటున్న కుటుంబాల మధ్య దీపావళి పండుగ సంబరాలను ఆనందోత్సా హాల మధ్య జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ స్థానిక కుటుంబా లతో మమేకమై దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. చిన్నారులతో కలిసి పండుగ సం తోషాలను పంచుకుంటూ, కుటుంబ సభ్యులతో ఆప్యాయంగా మాట్లాడారు. ప్రజల మధ్యకు వెళ్లి వారి సంతోషాల్లో భాగస్వాములు కావడం ఎంతో ఆనందాన్ని ఇస్తుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. దీపావళి పండుగ ప్రతి ఇంటా వెలుగులు నింపాలని, ప్రతి కుటుంబంలో సుఖ సం తోషాలు, ఆయురారోగ్యాలు, శాంతి సౌభా గ్యాలు వెల్లివిరియాలని ఆకాంక్షిం చారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ సం తోషంగా పండుగ జరుపుకోవాలనే స్ఫూర్తితో ప్రజల మధ్యనే పండుగ వేడుకల్లో పాల్గొన్నట్లు తెలిపారు. ప్రజాప్రతినిధులుగా ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి కష్టసుఖాల్లో పాలుపంచుకోవడం తమ బాధ్యత అని, రామగుండం నియోజకవర్గం లోని ప్రతి కుటుంబం అభివృద్ధి, సంక్షేమ ఫలాలను అందుకునేలా నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ సతీమణి మనాలి రాజ్ ఠాకూర్, రామ గుండం నగర మేయర్ శ్రీ మహంకాళి స్వామి, డిప్యూటీ మేయర్ పాతపల్లి ఎల్లయ్య, పలువురు కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు. ప్రజలతో కలిసి, ప్రజల మధ్య దీపావళి పండుగను జరుపు కోవడంతో జంగాలపల్లి డబుల్ బెడ్రూమ్ ఇళ్లలో పండుగ వాతావరణం నెలకొంది.

# సింగరేణి కార్మికుల సంక్షేమమే లక్ష్యం..

## - ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం - హరీష్ రావుతో హరీష్ రెడ్డి భేటీ

**గోదావరిఖని, జనంసాక్షి:**



బీఆర్ఎస్ పార్టీ అసెంబ్లీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావును బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా హరీష్ రావుకు దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే రామగుండం నియోజకవర్గ ప్రజలందరికీ దీపావళి శు భాకాంక్షలు తెలుపుతూ, ప్రతి ఒక్కరి జీవితాల్లో దీపావళి వెలుగులు నింపాలని, సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, శాంతి సౌభాగ్యాలు కలగాలని ఆకాంక్షించారు.ఈ భేటీ సందర్భంగా సింగరేణి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు, వారి సంక్షేమం, హక్కుల పరిరక్షణకు సంబంధించిన అంశాలపై హరీష్ రావుతో వ్యాల్ల హరీష్ రెడ్డి సుదీర్ఘంగా చర్చించారు. అదేవిధంగా ఇటీవల రామగుండం నియోజకవర్గంలో చోటుచేసుకున్న ఘటనపై కూడా ఇరువురు చర్చించినట్లు తెలిపారు.సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారంతో పాటు నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై బీఆర్ఎస్ పార్టీ తరఫున చేపట్టాల్సిన తదుపరి కార్యాచరణపై అభిప్రాయాలను పంచుకున్నారు. కార్మికుల హక్కుల పరిరక్షణకు, ప్రజా సమస్యల పరిష్కారానికి బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు.హరీష్ రావు, వ్యాల్ల హరీష్ రెడ్డి మధ్య జరిగిన ఈ భేటీ రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది.

# ఢిల్లీ వేదికగా బహుజన సాహిత్య అకాడమీ 20వ జాతీయ మహాసభలు

## నవంబర్ 15న జాతీయ అవార్డుల ప్రదానం.. 28 రాష్ట్రాల నుంచి వెయ్యి మంది ప్రతినిధుల హాజరు

### బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అవార్డుకు బొమ్మకంటి రాజేందర్ ఎంపిక

**నిజాంసాగర్ జనంసాక్షి :**

బహుజన సాహిత్యం, సామాజిక చైతన్యం, అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్న ప్రముఖులను గుర్తించి ప్రోత్సహించడమే లక్ష్యంగా బహుజన సాహిత్య అకాడమీ (బి.ఎస్.ఏ.) ప్రతి సంవత్సరం జాతీయ స్థాయిలో అవార్డులను అందజేస్తోంది. ఇందులో భాగంగా 2026 సంవత్సరానికి సంబంధించిన జాతీయ అవార్డులకు ఎంపికైన వారి పేర్లను అకాడమీ ప్రకటించింది. ఈ జాబితాలో తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు బొమ్మకంటి రాజేందర్‌కు చోటు దక్కడం విశేషం.

హైదరాబాద్‌లోని బహుజన సాహిత్య అకాడమీ తెలంగాణ రాష్ట్ర కార్యాలయం ద్వారా జాతీయ అవార్డులకు సంబంధించిన ఆహ్వాన పత్రాలను ఎంపికైన వారికి అందజేస్తున్నారు. అకాడమీ జాతీయ అధ్యక్షుడు నల్ల రాధాకృష్ణ (ఎం.ఏ., ఎం.ఫిల్.) ఆధ్వర్యంలో అవార్డుల ఎంపిక ప్రక్రియ నిర్వహించినట్లు ప్రకటించారు.

**బహుజనుల సాహిత్యానికి జాతీయ స్థాయిలో గుర్తింపు**

సమాజంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల సాహిత్యం, సంస్కృతి, చరిత్రను వెలుగులోకి తీసుకురావడం బహుజన సాహిత్య అకాడమీ ప్రధాన ఉద్దేశం. అట్టడుగు వర్గాల సమస్యలు, హక్కులు, సామాజిక అసమానత లపై ప్రజల్లో చైతన్యం కల్పిస్తున్న రచయితలు, కవులు, సామాజిక ఉద్యమకారులు, సంఘసేవకులు, స్వచ్ఛంద సంస్థలను గుర్తించి జాతీయ స్థాయిలో గౌరవించడం ద్వారా వారి సేవలకు తగిన గుర్తింపు కల్పిస్తోంది. సాహిత్యం కేవలం భావ వ్యక్తీకరణకే పరిమితం కాకుండా సామాజిక మార్పునకు, సమానత్వ సాధనకు మార్గదర్శకంగా నిలవాలనే ఆశయంతో అకాడమీ ముందుకు సాగుతోంది.




**నవంబర్ 15న న్యూఢిల్లీలో జాతీయ మహాసభలు**

బహుజన సాహిత్య అకాడమీ 20వ జాతీయ మహాసభలను నవంబర్ 15న దేశ రాజధాని న్యూఢిల్లీలో నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా 2026 సంవత్సరానికి ఎంపికైన జాతీయ అవార్డు గ్రహీతలకు పురస్కారాలను ప్రదానం చేయనున్నారు. దేశంలోని 28 రాష్ట్రాల నుంచి సుమారు వెయ్యి మంది ప్రతినిధులు, సాహితీవేత్తలు, సామాజిక ఉద్యమకారులు ఈ మహాసభకు హాజరుకానున్నట్లు అకాడమీ వెల్లడించింది.

**బొమ్మకంటి రాజేందర్ ఎంపికపై హర్షం**

బహుజన సాహిత్య అకాడమీ తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడిగా ఉన్న బొమ్మకంటి రాజేందర్ జాతీయ అవార్డుకు ఎంపిక కావడం పట్ల స్థానికంగా హర్షం వ్యక్తమవుతోంది. ఈ గుర్తింపు తెలంగాణకు, నిజాంసాగర్ ప్రాంతానికి గర్వకారణంగా పలువురు అభిప్రాయపడుతున్నారు. జాతీయ స్థాయిలో అవార్డుకు ఎంపిక కావడం ఆయనకు మరింత బాధ్యతను పెంచుతుందని, భవిష్యత్తులో సామాజిక సేవా కార్యక్రమాల్లో మరింత చురుకుగా పాల్గొనేందుకు ప్రోత్సాహాన్నిస్తుందని పలువురు పేర్కొంటున్నారు.



### జిల్లా స్థాయి ఖో-ఖో పోటీలకు

# సత్యశోధక్ విద్యార్థులు ఎంపిక

**సిరికొండ నవంబర్ 9 జనంసాక్షి :**

సిరికొండలోని పి.ఎం.శ్రీ ఆదర్శ పాఠశాలలో గత నెల అక్టోబర్ 31న నిర్వహించిన జోనల్ స్థాయి ఖో-ఖో ఎంపిక పోటీలలో అద్భుత ప్రతిభ కనబరిచి సత్యశోధక్ పాఠశాల చెందిన 8మంది విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారని తెలుపుటకు సంతోషిస్తున్నాము జోనల్ స్థాయిలో వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్న ఈ పోటీలలో సత్యశోధక్ విద్యార్థులు తమ ప్రతిభానైపుణ్యంతో జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులు అండర్ 17 బాలికల విభాగంలో బి. రష్మిత, బి. పల్లవి, బాలుర విభాగంలో కె. ప్రజ్వల్, పి. వర్షిత్ మరియు అండర్14 బాలికల విభాగంలో ఆర్. అనన్య, ఎన్. అవంతిక, బాలుర విభాగంలో బి. సిద్ధార్థ, డి. శ్రీకాంత్ లు జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనారు. జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య విద్యార్థులను సోమవారం అభినందించి జిల్లా స్థాయిలో పోటీలలో క్రీడా స్ఫూర్తితో ఉత్తమ నైపుణ్యాన్ని ప్రదర్శించాలని ఆకాంక్షించారు. విజేతలైన విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు.

# జూదం స్థావరాలపై పోలీసుల మెరుపు దాడులు!

**మూడు కేసులు నమోదు.. 13 మంది అరెస్ట్**

**జూదగాళ్లకు పోలీసుల హెచ్చరిక..**



**సదాశివనగర్, నవంబర్ 9 (జనంసాక్షి):**

సదాశివనగర్ మండలంలో పేకాట, జూదం కార్యకలాపాలకు ఇకపై తావులేదని పోలీసులు స్పష్టమైన హెచ్చరికలు జారీ చేశారు. అక్రమ జూదం స్థావరాలపై పోలీసులు కొరడా ఝుళిపించారు.

ఆదివారం రాత్రి మండలంలోని భూంపల్లి, పద్మాజివాడి, మల్లుపేట్ గ్రామాల శివారుల్లో ఏకకాలంలో మెరుపు దాడులు నిర్వహించి జూదం ఆడుతున్న వారిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి నగదు, మొబైల్ ఫోన్లు, ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకొని13 మందిని అరెస్ట్ చేసి మూడు కేసులు నమోదు చేసినట్లు ఎస్సై పుష్పరాజ్ తెలిపారు.

**జూదం ఆడితే కఠిన చర్యలు తప్పవు!**

ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. మండలంలో ఎక్కడైనా పేకాట, జూదం లేదా ఇతర చట్టవిరుద్ధ కార్యకలాపాలు నిర్వహించినా, ప్రోత్సహించినా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. అక్రమ కార్యకలాపాలపై పోలీసుల నిఘా నిరంతరం కొనసాగుతుందని, చట్టాన్ని ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ప్రజలు జూదం వంటి అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, గ్రామాల్లో ఇలాంటి వ్యవహారాలు ఎక్కడైనా జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

# ఖేలో ఇండియా యూత్ గేమ్స్ తెలంగాణ మహిళా కబడ్డీ జట్టు కోచ్‌గా మాసాల ప్రశాంత్

## నిజామాబాద్ క్రీడారంగానికి మరో గుర్తింపు

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 9 జనం సాక్షి:**



ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌లో పాల్గొనే తెలంగాణ మహిళా కబడ్డీ జట్టుకు నిజామాబాద్ జిల్లా కబడ్డీ కోచ్ మాసాల ప్రశాంత్ శిక్షకుడిగా నియమితులయ్యారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న ఈ క్రీడా పోటీలకు స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో మహిళా కబడ్డీ జట్టు ఎంపిక కోసం ముగ్గురితో కూడిన సెలెక్షన్ కమిటీని ఏర్పాటు చేసింది.ఈ కమిటీలో అంతర్జాతీయ కబడ్డీ క్రీడాకారిణి, అర్జున అవార్డు గ్రహీత నీతా దాడివే, ఇండియన్ రైల్వేస్ జట్టు శిక్షకురాలు మంగళ దేశాయితో పాటు నిజామాబాద్ జిల్లా కబడ్డీ కోచ్ మాసాల ప్రశాంత్‌కు అవకాశం కల్పించారు.రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన ఎంపికల్లో ప్రతిభ కనబరిచిన 30 మంది క్రీడాకారిణులను ఎంపిక చేసి మూడు దశల్లో శిక్షణ శిబిరాలను నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా మొదటి దశ శిక్షణ శిబిరాన్ని విజయవంతంగా పూర్తి చేసుకుని వచ్చిన ప్రశాంత్‌ను జిల్లా కబడ్డీ సంఘం ప్రతినిధులు అభినందించారు.ఈ సందర్భంగా జిల్లా కబడ్డీ సంఘం అధ్యక్షుడు అంద్యాల లింగయ్య మాట్లాడుతూ.. నిజామాబాద్ జిల్లాకు చెందిన మాసాల ప్రశాంత్‌కు రాష్ట్ర మహిళా కబడ్డీ జట్టుకు శిక్షణ ఇచ్చే అవకాశం లభించడం జిల్లా క్రీడారంగానికి గర్వకారణమని అన్నారు. ప్రశాంత్ తన కృషి, అనుభవంతో క్రీడాకారిణులకు మెరుగైన శిక్షణ అందించి, తెలంగాణ జట్టును విజయపథంలో నడిపిస్తారనే నమ్మకం ఉందన్నారు. భవిష్యత్తులో జిల్లా నుంచి మరింత మంది క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించేలా కబడ్డీ సంఘం తరఫున ప్రోత్సాహం అందిస్తామని తెలిపారు.ఈ నియామకం పట్ల జిల్లా యువజన క్రీడల అధికారి బక్కూరి పవన్ కుమార్, జిల్లా కబడ్డీ సంఘం అధ్యక్షుడు అంద్యాల లింగయ్య, సురేందర్‌తో పాటు సీనియర్ క్రీడాకారులు, వ్యాయామ ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. మాసాల ప్రశాంత్‌కు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, ఆయన శిక్షణలో తెలంగాణ మహిళా కబడ్డీ జట్టు జాతీయస్థాయిలో విజయాలు సాధించి రాష్ట్రానికి, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.



**ఆర్టీసీ నిజామాబాద్ 2 డిపో ఆధ్వర్యంలో**

# ప్రత్యేక పుణ్యక్షేత్రాల యాత్ర

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 9 జనం సాక్షి:**

కార్తీక మాసాన్ని పురస్కరించుకొని భక్తుల సౌకర్యార్థం తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఆర్టీసీ), నిజామాబాద్?2 డిపో ఆధ్వర్యంలో ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సు యాత్రను ఏర్పాటు చేయటం జరిగింది.

ఈ ప్రత్యేక యాత్రలో భాగంగా మహూర్, ఓంకారేశ్వర్, ఉజ్జయిని, సప్తశృంగి దేవి ఆలయం, త్రయంబకేశ్వర్, నాసిక్, షిర్డీ, భద్ర మారుతి ఆలయం, ఎల్లోరా గుహలు మరియు గురుద్వారా నాందేడ్ వంటి ప్రముఖ పుణ్యక్షేత్రాలను సందర్శించే అవకాశం కల్పించబడినది.ఈ యాత్ర 25 బుధవారం ఉదయం 6.00 గంటలకు నిజామాబాద్ నుండి బయలుదేరి, 30 సోమవారం సాయంత్రం 6.00 గంటలకు తిరిగి నిజామాబాద్ చేరుకుంటుంది.ఈ యాత్రకు పెద్దలకు రూ.6,000/- మరియు పిల్లలకు రూ.4,500/- టికెట్ ధరగా నిర్ణయించటం జరిగింది.కార్తీక మాసంలో పుణ్యక్షేత్రాలను దర్శించుకోవాలనుకునే భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ముందస్తు టికెట్ రిజర్వేషన్ కోసం నిజామాబాద్?2 డిపో అసిస్టెంట్ మేనేజర్ (ఫోన్: 7396594436) లేదా ఏ డి సి భాస్కర్ (ఫోన్: 9866649129) ను సంప్రదించాలని మేనేజర్ తెలిపారు.

# కొండాపూర్‌లో ఇందిరమ్మ ఇంటిలో ఘనంగా దీపావళి సంబరాలు

## కొండాపూర్‌లో ఇందిరమ్మ ఇంటిలో దీపావళి వేడుకలు

**సిరికొండ, నవంబర్ 9 జనంసాక్షి:**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు, ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి సూచనతో సిరికొండ మండలంలోని కొండాపూర్ గ్రామంలో 'మా ఇందిరమ్మ ఇంటిలో దీపావళి' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పూర్తిచేసుకున్న లబ్ధిదారుల నూతన గృహాల్లో దీపావళి పండుగ వేడుకలు నిర్వహించి, దీపాలు వెలిగించారు. ఇందిరమ్మ ఇళ్లలో లబ్ధిదారుల కుటుంబాలతో కలిసి పండుగ జరుపుకోవడం ద్వారా వారి ఆనందంలో గ్రామ నాయకులు, ప్రజలు భాగస్వాములయ్యారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మానస శ్రీధర్, రాజేశ్వర్ గౌడ్, గ్రామ కార్యదర్శి ప్రశాంత్, గ్రామ శాఖ అధ్యక్షులు జగన్, బుచ్చన్న, శేఖర్ గౌడ్, ఎల్లయ్య, రమేష్‌తో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# ఘనంగా శ్రీహిత చిల్డ్రన్స్ హాస్పిటల్ 15వ వార్షికోత్సవ వేడుకలు

**16వ సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు సిబ్బంది, పేషెంట్లతో ఆనందాన్ని పంచుకున్న చైర్మన్ డాక్టర్ నార్ల మహేందర్**

**కరీంనగర్, క్రైమ్ నవంబర్ 09 ( జనంసాక్షి ) :** కరీంనగర్ నగరంలో చిన్నారులకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తూ ప్రజల ఆదరాభిమానాలను పొందుతున్న శ్రీహిత చిల్డ్రన్స్ హాస్పిటల్ విజయవంతంగా 15 సంవత్సరాల వైద్య సేవలను పూర్తి చేసుకుని 16వ సంవత్సరంలోకి అడుగు పెట్టింది. ఈ శుభ సందర్భాన్ని పురస్కరించుకుని హాస్పిటల్ ఆవరణలో 15వ వార్షికోత్సవ వేడుకలను వైద్యులు, సిబ్బంది, పేషెంట్లు, వారి కుటుంబ సభ్యుల సమక్షంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ నార్ల మహేందర్ ముఖ్య అతిథిగా హాజరై, హాస్పిటల్ సిబ్బందితో కలిసి వార్షికోత్సవ కేక్ కట్ చేసి సంబరాలను ప్రారంభించారు. అనంతరం వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, ఇతర ఉద్యోగులకు కేక్ తినిపించి తన ఆనందాన్ని పంచుకున్నారు. 15 సంవత్సరాల విజయవంతమైన ప్రయాణాన్ని గుర్తుచేసుకుంటూ సిబ్బంది ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకోగా, హాస్పిటల్ ఆవరణలో పండుగ వాతావరణం నెలకొంది.ఈ సందర్భంగా డాక్టర్ నార్ల మహేందర్ మాట్లాడుతూ ? ఒక వైద్య సంస్థగా 15 సంవత్సరాల సుదీర్ఘ ప్రస్థానాన్ని పూర్తి చేసుకుని 16వ సంవత్సరంలోకి అడుగుపెట్టడం ఎంతో సంతోషంగా, గర్వంగా ఉందన్నారు. ముఖ్యంగా హాస్పిటల్‌పై నమ్మకం ఉంచి తమ వద్దకు వచ్చి వైద్య సేవలు పొందిన ప్రతి ఒక్క పేషెంట్‌కు, చిన్నారుల తల్లిదండ్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



గత 15 సంవత్సరాలుగా సహకరించిన రాజకీయ ప్రముఖులు, వివిధ రంగాల పెద్దలు, వైద్యులు, సిబ్బంది, శ్రేయోభిలాషులందరికీ ధన్యవాదాలు తెలిపారు. వైద్య రంగంలో సేవ లందించడం కేవలం వృత్తి మాత్రమే కాదని, ఎంతో బాధ్యతతో కూడిన సేవ అని ఆయన పేర్కొన్నారు. ప్రజలు తమపై ఉంచిన విశ్వాసాన్ని ఎప్పటికీ నిలబెట్టుకుంటామని, ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండేలా మెరుగైన వైద్య సేవలు అందించడమే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. రానున్న రోజుల్లో మరిన్ని ఆధునిక వైద్య సదుపాయాలను అందుబాటులోకి తీసుకువస్తూ, నిపుణులైన సిబ్బంది సహకారంతో చిన్నారులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

**డాక్టర్‌తో అనుబంధం మరువలేనిది: పేషెంట్ల తల్లిదండ్రులు**

ఈ సందర్భంగా హాస్పిటల్‌లో వైద్య సేవలు పొందుతున్న చిన్నారుల తల్లిదండ్రులు మాట్లాడుతూ.. సుమారు పది సంవత్సరాలుగా తమ కుటుంబాలు శ్రీహిత చిల్డ్రన్స్ హాస్పిటల్‌తో అనుబంధాన్ని కొనసాగిస్తున్నాయని, తమ పిల్లలకు మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని సంతోషం వ్యక్తం చేశారు. ఓపికతో వైద్య సేవలు అందిస్తూ, అవసరమైన మందులను మాత్రమే సూచిస్తూ తక్కువ ఖర్చుతో నాణ్యమైన వైద్యం అందిస్తుండటం అభినందనీ యమన్నారు. డాక్టర్ నార్ల మహేందర్ చూపిస్తున్న శ్రద్ధ, ఆప్యాయత తమకు ఎంతో భరోసానిస్తున్నాయని తెలిపారు.అనంతరం హాస్పిటల్ సిబ్బంది మాట్లాడుతూ.. సంస్థ 15 సంవత్సరాల విజయవంతమైన ప్రయాణంలో భాగస్వాములుగా ఉండటం ఆనందంగా ఉందని, భవిష్యత్తులో కూడా మరింత అంకితభావంతో పనిచేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నార్ల శ్రీలత, డాక్టర్ నార్ల మహేందర్, డాక్టర్ బుస సందీప్, నర్సింగ్ సిబ్బంది, ఇతర ఉద్యోగులు, పేషెంట్లు, వారి తల్లిదండ్రులు, బంధువులు, శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజావాణికి 59 ఫిర్యాదులు

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 9 జనం సాక్షి:** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 59 ఫిర్యాదులు అందాయి. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్లు రాజాగౌడ్, భుజంగరావు, ట్రైనీ కలెక్టర్ సురేష్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, జిల్లా పరిషత్ సీఈఓ సాయాగౌడ్, డీఆర్డీఓ సాయన్నలకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే సిహెచ్ విజయ రమణారావు జన్మదిన వేడుకలు

**పెద్దపల్లి,నవంబర్ 09(జనంసాక్షి) :**



మన అందరికీ ఎంతో సంతోషకరమైన రోజు అంటున్న పెద్దపల్లి మండలం నిమ్మనపల్లి గ్రామ 7 వ వార్డు సభ్యులు సందనవేణి శ్రీనివాస్, మన ప్రియతమ నాయకులు,పెద్దలు,ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు జన్మదిన వేడుకలను జరుపుకోవడం అందరి అదృష్టంగా భావిస్తున్నాను.ఈ సందర్భంగా మా నిమ్మనపల్లి గ్రామం తరపున ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాము మా నిమ్మనపల్లి గ్రామాన్ని పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి, మా గ్రామంలో 41 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పూర్తి కావడానికి కృషి చేయడం జరిగింది.ఈ అభివృద్ధి కార్యక్రమం కోసం రూ.2 కోట్ల 5 లక్షల నిధులు మంజూరు చేయడం నిజంగా మా గ్రామ ప్రజల అదృష్టం.మా గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు మీరు చూపిస్తున్న చొరవ, సహకారం ఎప్పటికీ మరువలేనివి.ఒక గ్రామ అభివృద్ధి చెందాలంటే మంచి నాయకత్వం, ప్రజల పట్ల బాధ్యత, అభివృద్ధి చేయాలనే సంకల్పం ఉండాలి. ఆ లక్షణాలు మీలో ఉన్నాయని మా గ్రామ ప్రజలు విశ్వసిస్తున్నారు.ఈ సందర్భంగా మా నిమ్మనపల్లి గ్రామ ప్రజలందరి తరపున మీకు హృదయపూర్వక ధన్యవాదాలు.

## లెక్కలు చేయరు.. పైసలు ఇవ్వరు!

చీరల బీమ్ నింపిన వారికి సైతం బకాయిలు పేరుకుపోతున్నాయని చెబుతున్నారు.

**పాలకుల మాటలకు.. క్షేత్రస్థాయిలో పరిస్థితులకు పొంతనేది?**

గత ప్రభుత్వ హయాంలో పెండింగ్‌లో ఉన్న బకాయిలను చెల్లించడంతో పాటు కొత్త చీరల ఆర్డర్లకు సంబంధించిన డబ్బులను ఎప్పటికప్పుడు బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తున్నామని ప్రస్తుత పాలకులు చెబుతున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో మాత్రం ఆసాములకు పూర్తి స్థాయిలో చెల్లింపులు అందడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. యజమానులు గతంలో ఉన్న బకాయిలను చెల్లిస్తున్నామని, ప్రస్తుత ఆర్డర్లకు సంబంధించిన లెక్కలు తర్వాత చేస్తామని చెబుతున్నారని ఆసాములు వాపోతున్నారు. ఇప్పటికే పెట్టుబడులు, నిర్వహణ ఖర్చులు, కార్మికుల కొరతతో సతమతమవుతున్న ఆసాములకు చెల్లింపుల జాప్యం మరింత భారంగా మారుతోంది. ఒకప్పుడు పవర్‌లూమ్‌లపై ఆధారపడి జీవించిన అనేకమంది కార్మికులు ఇతర రంగాలకు వెళ్లిపోవడంతో ప్రస్తుతం కార్మికుల కొరత కూడా పరిశ్రమను వేధిస్తోంది.

**ఆసాముల తరపున పోరాడతాం: రవీందర్**

పవర్‌లూమ్ ఆసాముల సంఘం అధ్యక్షుడు సిరిసిల్ల రవీందర్ మాట్లాడుతూ.. ఐఎంఎస్ చీరలకు సంబంధించి ఆసాములకు రావాల్సిన లెక్కలు, బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. అధిక నిర్వహణ ఖర్చులతో ఆసాములు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఈ సమస్యను పరిష్కరించాలని కోరుతూ పాలిస్టర్ అసోసియేషన్ అధ్యక్షుడికి సంఘం తరపున లేఖ అందించినట్లు వెల్లడించారు.ప్రభుత్వం నుంచి వచ్చిన నిధులను నూలు కొనుగోలుకు వినియోగించాల్సి వచ్చిందని, దీపావళి అనంతరం ఒక పేమెంట్ అందగానే ఆసాముల లెక్కలు చేసి చెల్లిస్తామని అసోసియేషన్ అధ్యక్షుడు హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఆసాములు కొంత ఓపిక పట్టాలని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. ఇప్పటికే ముగ్గురు ఆసాములు తీవ్ర ఒత్తిడికి గురై గుండెపోటుకు గురయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. యజమానులు డబ్బులు చెల్లించేందుకు సిద్ధంగా ఉన్నారని, ఆసాములకు న్యాయం జరిగే వరకు వారి తరపున పోరాడతానని స్పష్టం చేశారు.

**ఆడెపు భాస్కర్ (పవర్‌లూమ్ పాలిస్టర్ అసోసియేషన్ అధ్యక్షులు)**

చేనేత రంగానికి చెందిన ఆసాములు తమకు రావాల్సిన బకాయిలు అందక ఆందోళన చెందవద్దని తెలిపారు.బకాయిల చెల్లింపులో కొంత జాప్యం జరుగుతున్నప్పటికీ త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.మరో రెండు మూడు రోజులు అటు ఇటుగా బకాయిలు చెల్లించేలా చర్యలు తీసుకుంటామన్నారు.ఆసాములకు రావాల్సిన మొత్తం డబ్బులు అందేలా చూస్తామని స్పష్టం చేశారు.చేనేత రంగానికి సంబంధించిన పెండింగ్ బకాయిలను త్వరితగతిన విడుదల చేస్తామని తెలిపారు.బకాయిలు త్వరలోనే అందుతాయని మరోసారి భరోసా ఇచ్చారు.

**అధికారులు స్పందించాలి.. ఆసాములకు న్యాయం చేయాలి!**

ప్రభుత్వం నేత కార్మికులకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో చేపట్టిన చీరల తయారీ కార్యక్రమం మధ్యలో ఉన్న ఆసాములకు కూడా ఆర్థికంగా ప్రయోజనం చేకూర్చేలా ఉండాలని పరిశ్రమ వర్గాలు కోరుతున్నాయి. చేనేత, జౌళి శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు జోక్యం చేసుకుని పెండింగ్ లెక్కలు, చెల్లింపులపై స్పష్టత తీసుకు రావాలని, ఆసాములకు రావాల్సిన బకాయిలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.



## ఘనంగా ఎమ్మెల్యే సిహెచ్ విజయ రమణారావు జన్మదిన వేడుకలు

**- జన్మదినాన్ని పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమాలు, క్రికెట్ టోర్నమెంట్లు**

**పెద్దపల్లి,నవంబర్ 09(జనంసాక్షి) :**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు తన పుట్టిన రోజును పురస్కరించుకొని పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో కాంగ్రెస్ నాయకులు కర్రె నరేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన విజ్ఞన్న క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై టాస్ వేసి క్రికెట్ టోర్నమెంట్ను ప్రారంభించారు.క్రికెట్ టోర్నమెంట్ కార్యక్రమంలో భాగంగా పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, అభిమానులు, కార్యకర్తలు, యూత్ నాయకులతో కలిసి గౌరవ ప్రభుత్వ విప్ విజయరమణ రావు కేక్ కట్ చేయడం జరిగింది.ముందుగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయరమణ రావు జన్మదినన్ని పురస్కరించుకొని పెద్దపల్లి జెండా చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి పట్టణ అధ్యక్షులు భూతగడ్డ సంపత్ ఆధ్వర్యంలో నిర్వహించిన పుట్టినరోజు వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులతో కలిసి కేక్ కట్ చేసి అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ మాజీ సూడా చెర్మన్ కొమిటి రెడ్డి నరేందర్ రెడ్డి పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,కౌన్సిలర్లు,సింగిల్ విండో చైర్మన్లు,పలువురు సర్పంచ్లు,ఉపసర్పంచ్లు, ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ నాయకులు యూత్ కాంగ్రెస్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## పోస్టర్ ఆవిష్కరణ

**సుల్తానాబాద్,నవంబర్ 09(జనంసాక్షి) :**

రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం ఏర్పాటు చేసి 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకుని సోమవారం స్థానిక విశ్రాంతి భవనంలో జిల్లా కన్వీనర్ పల్లె శాంతిరాజ్, జిల్లా కన్వీనర్ రమేష్, జిల్లా నాయకులు బచ్చలి రాజయ్య,ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 14న సుందరయ్య విజ్ఞాన కేంద్రం బాగ్లింగంపల్లి హైదరాబాదులో సమావేశం జరుగుతుందని మండలంలోని అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క, అడ్లురి లక్ష్మణ్ కుమార్, గడ్డం వివేక్ వెంకటస్వామి హాజరవుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు న్యాతరి శ్రీనివాస్,మంథని రమేష్,ఏ నగందుల నాంపల్లి, పల్లె శ్రీనివాస్,న్యాతరి మహేందర్,మాటూరి రత్నం,న్యాతరి రాజకుమార్,తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి లో 'నాలా' పేరుతో రియల్టర్ల మోసాలు

**◆అనుమతులు లేని ప్లాట్లతో అమాయకులను నమ్మించి మోసం చేస్తున్నారు**
**◆ ప్రజలను మోసం చేస్తూ కోట్ల సంపాదన**
**◆ ప్రజావాణిలో మాజీ ఎన్ఎస్యూఐ జిల్లా అధ్యక్షుడు బండారి సునీల్ గౌడ్ వినతి**



పెద్దపల్లి,నవంబర్ 09(జనంసాక్షి) : పెద్దపల్లి మున్సిపాలిటీ పరిధిలోని శాంతినగర్ 2వ వార్డు,రాజీవ్ రహదారిని ఆనుకొని ఉన్న సర్వే నెంబర్ 518/4, 519లలో డీటీసీపీ అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా చేపడుతున్న అక్రమ వెంచర్ను తక్షణమే నిలిపివేయాలని,అమాయక ప్రజలను మోసం చేస్తూ కోట్లు సంపాదిస్తున్నారని, అన్యాయం జరిగింది అని అడిగితే తిరగబడి దాడులు చేస్తున్నారని పెద్దపల్లి పట్టణంలో ఎంతోమంది అమాయకులు బలి అవుతున్నారని నాలా పేరుతో మోసం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మాజీ ఎన్ఎస్యూఐ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు బండారి సునీల్ గౌడ్ జిల్లా కలెక్టర్ను కోరారు.సోమవారం కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన కలెక్టరేట్ పరిపాలన అధికారికి లిఖితపూర్వక వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా సునీల్ గౌడ్ మాట్లాడుతూ సదరు సర్వే నెంబర్లలోని భూములు భూభారతి పోర్టల్లో ఇప్పటికీ వ్యవసాయ భూములుగానే నమోదై ఉన్నాయని,కేవలం నాలా ప్రక్రియ నడుస్తుండగానే కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు,భూ యజమానులు డీటీసీపీ లేదా మున్సిపాలిటీ అనుమతులు లేకుండా అక్రమంగా లేఅవుట్ చేస్తున్నారని ఆరోపించారు.మున్సిపల్ నిబంధనల ప్రకారం ప్రజా అవసరాల కోసం కేటాయించాల్సిన 10 శాతం భూమిని మున్సిపాలిటీ పేరిట రిజిస్ట్రేషన్ చేయకుండా,రేరా నిబంధనలను సైతం ఉల్లంఘిస్తూ రోడ్లు,కాంపౌండ్ వాల్ నిర్మించి ప్లాట్లు అమ్ముతున్నారని మండిపడ్డారు.డీటీసీపీ లేని ప్లాట్లను నాలా ఆధారంగా కొనుగోలు చేస్తే భవిష్యత్తులో భవన నిర్మాణ అనుమతులు రావని,ప్రజలు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు.ఈ అక్రమ వెంచర్పై పూర్తిస్థాయి విచారణ జరిపించి,రెవెన్యూ అధికారుల ద్వారా నాలా ప్రక్రియను,సబ్ రిజిస్ట్రార్ ద్వారా ప్లాట్ల రిజిస్ట్రేషన్లను నిలిపివేయాలని డిమాండ్ చేశారు.అలాగే



మున్సిపల్ అధికారులు తక్షణమే స్పందించి అక్రమ నిర్మాణాలను కూల్చివేయాలని,10 శాతం భూమిని పురపాలక సంఘం పేరిట బదలాయించేలా ఆదేశాలు జారీ చేయాలని కలెక్టర్ను వేడుకున్నారు.



## అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

**- కలెక్టరేట్ పరిపాలన అధికారి బి. ప్రకాష్**

**పెద్దపల్లి,నవంబర్ 09(జనంసాక్షి) :**

అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని కలెక్టరేట్ పరిపాలన అధికారి బి.ప్రకాష్ సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం లిలికలెక్టరేట్ పరిపాలన అధికారి బి. ప్రకాష్లి కలెక్టరేట్ సమావేశం మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.పాలకుర్తి మండలం పుట్నూరు గ్రామానికి చెందిన మేరుగు.లచ్చయ్య సర్వే నెంబర్లు 316/ఈ లో 26 గుంటల భూమి, సర్వేనెంబర్ 430లో 6గుంటల భూమి,సర్వే నెంబర్ 434/ఎ లో 6గుంటల భూమి పాసు పుస్తకంలో నమోదు చేయాలని కొరకు దరఖాస్తు చేసుకోగా తాసిల్దార్ పాలకుర్తి కు రాస్తూ పరిశీలించాలని ఏవో తెలిపారు.ఓదెల మండలం కొలనూరు గ్రామానికి చెందిన కర్రె.భాగ్యలక్ష్మి తనకు గృహ జ్యోతి పథకంలో 200 యూనిట్ల విద్యుత్ సబ్సిడీ అమలు కావడంలేదని దరఖాస్తు చేసుకోగా ఓదెల ఎంపీడీవోకు రాస్తూ పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.ఎలిగేడు మండలం లోకాపేట గ్రామానికి చెందిన పావని.అనూష తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పిడి హోసింగ్ కు రాస్తూ పరిశీలించాలని ఏవో తెలిపారు.ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టరేట్ హెచ్.విభాగ పర్యవేక్షకులు ఈశ్వర్,సంబంధిత జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# బాకం సాయికిరణ్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్ జన్మదిన వేడుకలు

**- శివ పల్లిలో అంబరాన్ని అంటిన సంబరాలు**
**- పండుగ వాతావరణాన్ని తలపించిన జన్మదిన వేడుకలు**
**- యువత కేరింతలతో జోష్.**
**అర్ధరాత్రి విజ్ఞన్నకు జన్మదిన శుభాకాంక్షలు**

**సుల్తానాబాద్,నవంబర్ 09(జనంసాక్షి) :**

తనకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించి,కౌన్సిలర్ గా చేసిన ప్రభుత్వ విప్ కు వి న్నూతన రీతిలో ప్రభుత్వ విప్ విజయ రమణారావు నివాసం ముందు అభిమానులు యువత,పార్టీ శ్రేణుల మధ్య ఆరవ వార్డు కౌన్సిలర్ భాకం సాయికిరణ్ యాదవ్, యువ నేత గోదల సునీల్ రెడ్డి ఆధ్వర్యంలో వేదిక ఏర్పాటు చేసి, రాత్రి 12 గంటలకు విజ్ఞన్నకు, జన్మదిన శుభాకాంక్షలు తెలిపి గురుతర బాధ్యతను నిర్వర్తించారు. అభిమానులు పార్టీ శ్రేణులు యువత మధ్య కోలాహలంగా, అట్టహాసంతో కేరింతలు వేస్తూ, అభిమాన నాయకునికి నెత్తికి కిరీటం ధరించి, చేతికి ఖడ్గం అందించి, అతి భారీ కేకును కట్ చేయించారు. ఉత్సాహ భరితంగా జరిగిన ఈ కార్యక్రమం దాదాపు గంటసేపు జరిగింది. ఎప్పుడు ఎక్కడ లేని విధంగా విజ్ఞన్న జన్మదిన వేడుకలను తన నివాసం ముందు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరవ వార్డు కౌన్సిలర్ భాకం సాయికిరణ్ యాదవ్, యువ నేత గోదల సునీల్ రెడ్డి మాట్లాడుతూ మా అభిమాన విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు నిత్యం ప్రజా సేవలో తనదైన శైలిలో దూసుకుపోతూ, ఏమాత్రం వెనకడుగు వేయకుండా ప్రజాసేవ చేయడం గర్వకారణంగా ఉందన్నారు. అలాంటి మంచి మనసున్న విజ్ఞన్న జన్మదిన వేడుకలు పండుగ వాతావరణంలో నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు.రానున్న రోజులలో పెద్దపల్లి ఎమ్మెల్యేగా తిరిగి భారీ మెజార్టీతో గెలుపొంది మంత్రి పదవి వరిస్తుందని వారు తమ ఆశాభవాన్ని వ్యక్తం



చేశారు.ఈ జన్మదిన సంబరాల్లో, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్,మార్కెట్ చైర్మన్ ప్రకాష్ రావు,యూత్ కాంగ్రెస్ రాష్ట్ర యువ నేత దుగ్యాల సంతోష్ రావు తో పాటు పార్టీ శ్రేణులు అభిమానులు,యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



**పెద్దపల్లి,నవంబర్ 09(జనంసాక్షి) :**

విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, ప్రశ్నించే తత్వం, పరిశీలనా శక్తిని పెంపొందించడమే లక్ష్యంగా జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించనున్న చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్–2026 వాల్ పోస్టర్ను సోమవారం ఇంచార్జి జిల్లా విద్యాశాఖ అధికారి రామ్రెడ్డి, కార్యాలయ సూపరింటెండెంట్ శ్రీధర్, సురేందర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ విద్యార్థులు పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా నిత్యజీవితంలోని అంశాలను శాస్త్రీయ దృక్పథంతో విశ్లేషించాలని సూచించారు. మూఢనమ్మకాలకు దూరంగా ఉంటూ హేతుబద్ధమైన ఆలోచనా విధానాన్ని అలవర్చుకోవాలని తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు ఈ పరీక్షలో భాగస్వాములై విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జనరల్ సెక్రటరీ జనగామ శ్రీవిష్ణు, జిల్లా ఉపాధ్యక్షుడు అరెల్లి లక్ష్మణ్,కార్యదర్శులు కె. లక్ష్మణ్,తీట్ల రాజేష్,తదితరులు పాల్గొన్నారు.

## ఎగురుతున్న కాంగ్రెస్ జెండా అన్న విజన్న పాట

**- విధేయతకు పెద్దపీట**
**- విజ్ఞన్నకు అంకితం చేసిన బాకం సాయికిరణ్,గోదల సునీల్ రెడ్డి**



సుల్తానాబాద్,నవంబర్ 09(జనంసాక్షి) : ప్రభుత్వ విప్ అభివృద్ధి ప్రదాత పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని,ఆరవ వార్డు కౌన్సిలర్ భాకం సాయికిరణ్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ యువ నేత గోదల సునీల్ రెడ్డి తమ గురుతర బాధ్యతను నెరవేర్చుటకు, ఎగురుతున్న కాంగ్రెస్ పార్టీ జెండా అన్న విజ్ఞి అన్న పాటను అంకితం చేశారు.పెద్దపల్లి నియోజకవర్గంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులతో పాటు, ప్రజా సంక్షేమ కార్యక్రమాలపై ఆ పాటతో విలక్షణంగా పాడించి సంచలనం సృష్టించారు. ఆ పాట నియోజకవర్గంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. విజయ రమణారావు పార్టీ శ్రేణులతో ప్రజలతో మమేకమైన ప్రతి కార్యక్రమం ప్రతిబింబం పాట రూపంలో పాడించి విజ్ఞన్న జన్మదినం సందర్భంగా విడుదల చేసి బాకం సాయికిరణ్ యాదవ్ గోదల సునీల్ రెడ్డి అత్యంత ప్రజాదరణ పొందారు.ఈ పాట రాష్ట్రవ్యాప్తంగా పలువురుని ఆకట్టుకున్నట్లు, పలువురు బాకం సాయికిరణ్ యాదవ్ తో పాటు గోదల సునీల్ రెడ్డిని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ పాట పలువురుని ఆకట్టుకోవడంతోపాటు, ప్రజాదరణ పొందింది.

## నీరుకుళ్లలో అంగరంగ వైభవంగా,ఎమ్మెల్యే విజయరమణారావు జన్మదిన వేడుకలు

సుల్తానాబాద్,నవంబర్ 09(జనంసాక్షి) : ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు జన్మదిన వేడుకలు మండలంలోని నీరుకుళ్ల గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ కాంపల్లి సతీష్ కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ కాంపెల్లి సతీష్ కుమార్ ఆధ్వర్యంలో పాలకవర్గ సభ్యులు,గ్రామ ప్రజల సమక్షంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆయన మరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ పాలకవర్గ సభ్యులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.